జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :230 పేజీలు 8 వెల : 5 మంగళవారం 06 మే 2025



జాతీయ దినపత్రిక

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




2వ పేజీ

## దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి

వైకాపా శ్రేణులకు జగన్ సూచన



2వ పేజీ

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెళ్ల

ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీగా నష్టం

అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

# ఉపాధి అవకాశాలే లక్ష్యం..

## ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థతో ఏపీ ఒప్పందం



ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా విద్య, ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది.

అమరావతి: ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. దీని ప్రకారం ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఎన్ఏసీ శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు.పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు శిక్షణ ఇస్తారు. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ.5 కోట్లు ఖర్చుచేయనుంది. మంగళగిరిలో రూ.15 కోట్లతో ఎలక్ట్రిక్ సెంటర్ ఏర్పాటుకు ష్నైడర్ అంగీకారం తెలిపింది. అంతేకాకుండా అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలట్ ప్రాజెక్టు చేపట్టనుంది. మరోవైపు అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో శిక్షణ కోసం ఒరాకిల్‌తో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఒరాకిల్ మై లెర్న్ ప్లాట్‌ఫామ్ ద్వారా మూడేళ్లలో 4లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈమేరకు మంత్రి లోకేశ్ సమక్షంలో ఒరాకిల్, ఏపీఎస్ఎస్‌డీసీ మధ్య ఎంవోయూ కుదిరింది.



## వర్రా అరెస్ట్‌పై తప్పుడు అఫిడవిట్లు పోలీసులకు హైకోర్టు అక్షింతలు

**విజయవాడ:** పోలీస్ అధికారులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అరెస్ట్ సమయం, తేదీపై తప్పుడు అఫిడవిట్లు ఇచ్చారని ఫైరయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు వేసిన అఫిడవిట్లలో సమాచారం తప్పని హైకోర్టు తేల్చింది. 2024 నవంబర్ 8న అరెస్ట్ చేసి 10న చేశామని ఎలా చెప్తారని ప్రశ్నించింది. తాము తీసుకోబోయే చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలని హైకోర్టు సూచించింది. సోషల్ మీడియాలో తమకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టారని కూటమి ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో వైఎస్సార్ జిల్లాకు చెందిన వర్రా రవీంద్రారెడ్డిపై అక్రమ కేసులు బనాయించింది. పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో పుల్లప్పగారి హరి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. రవీంద్రారెడ్డితో పాటు- అతడికి ఆశ్రయం కల్పించిన కమలాపురం మండలం నల్లింగాయపల్లెకు చెందిన గుర్రంపాటి సుబ్బారెడ్డి అలియాస్ సుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల మండలం సున్నపురాళ్లపల్లెకు చెందిన గురజాల ఉదయ్‌కుమార్‌రెడ్డిలు కూడా కారులో ఉండటాన్ని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే,ఈ అక్రమ కేసులపై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు ఈ ఏడాది మార్చి నెలలో వర్రా రవీంద్రారెడ్డికి పలు కేసుల్లో బెయిల్ మంజూరు చేసింది.

# రాయలసీమ గడ్డ...నా అడ్డా

### మా జోలికి వస్తూ ఊరుకునేది లేదు

### పుల అభివృద్ధి పనులు చేపట్టిన బాలకృష్ణ

**శ్రీ సత్యసాయి జిల్లా:** రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటిం చారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ



అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. 1984లోనే ఎన్టీఆర్ తూముకుంట వద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు-చేయడం.. హిందూపురం ప్రజలు మర్చి పోలేనిదని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రకమాల్లో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి పాల్గొన్న బాలకృష్ణ.. టేకులోడులోని ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.. ఇందిరమ్మ కాలనీలో గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్వాధీన పత్రాలను మంత్రి అనగానితో కలిసి పంపిణీ చేశారు.. మొత్తం 237 మంది లబ్దిదారులకు స్వాధీన పత్రాలు అందజేశారు.. ఇక, ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. టీ-డీపీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమ గడ్డ.. నా అడ్డా.. అని పేర్కొన్నారు..

# తమిళనాడు మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలి

### ఇరు దేశాలు ఈ సమస్యపై పరస్పరం చర్చించాలి

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి: భారత మత్స్యకారుల విషయంలో శ్రీలంక ఉదారంగా ఉండాలని, సమస్యలు ఉంటే ఇరు దేశాలు కలిసి చర్చించాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు- డిప్యూటీ- సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నాగపట్నం జిల్లాకు చెందిన ఈ



మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నానని పోస్టు చేశారు. కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు. అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు-... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది.



2వ పేజీ

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

ఇవన్నీ ప్రభుత్వ హత్యలుగానే గుర్తించాలి

ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు

అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి

అందాలపోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతన్నల గుండె కోత వినిపించడం లేదా?

## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం


రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం

నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు

ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రినితిన్ గడ్కరీ

భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్టాల్ర మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది.



2వ పేజీ




## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

భూసారాన్ని పెంచితేనే మనుగడ

ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో తుమ్మల

2వ పేజీ



2వ పేజీ

## పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు



2వ పేజీ

## రూపాయి అప్పుకూడా పుట్టని పరిస్థితి

రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు

సమరం కాదు..సంయమనం కావాలి

మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం


కలసి పని చేస్తేనే తెలంగాణ బలపడుతుంది

ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సిఎం రేవంత్

తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి

ఉదయం

# తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా



కుమ్రంభీమ్: తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు- తెలిపారు. జగిత్యాల- కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆవాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించుకోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు- ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం.

తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు- కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

అమరావతి:రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో.. రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఈ క్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై మాజీ సీఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలని స్పష్టం చేశారు..

ఇక, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నేతలకు సూచించారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ
కల్లాల్లో పొలాల్లో రైతుల వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది . ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడుతున్నారని తెలిపారు.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెళ్ల

విజయవాడ: అకాల వర్షాలకు కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. సోమవారం ఆయన పెద్దాపురం మండలం జే తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వరి కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అకాల వర్షాల గురించి, కల్లాలలో తడిసిపోయిన ధాన్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ , కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం నాయక్, వ్యవసాయ శాఖ జే డి ఎన్ విజయ్ కుమార్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అకాల వర్షాలు ఏపీలోని పలు ప్రాంతాల్లో చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేశాయి.. ఈదురుగాలులతో మొదలైన వర్షం.. గంటన్నరపాటు బీభత్సం సృష్టించింది..ఆదివారం కురిసిన అకాల వర్షం.. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పంటలకు పట్టిన పూట పగిలినట్టయ్యింది. చేతికి వచ్చే పరిస్థితిలో ఉన్న పంటలు ఒక్కసారిగా వానకు గురై రైతుల కలలను కరిగింపజేశాయి. మొక్కజొన్న, మామిడి, వరి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. పంటలను ఎండబెట్టి మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రైతుల ఆశలపై వర్షం నీళ్లు చల్లింది. కల్లంలో కాట వేసిన ధాన్యాన్ని అధికారులు ఇప్పటివరకు తీసుకోకపోవడంతో, ఆ ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఇప్పటికే నష్టపోయిన రైతులకు ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని మరోచోటికి తరలించే ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు, కూలీల వ్యయాలు కూడా భారంగా మారాయి. ఇప్పటి వరకూ ఒక్క అధికారి కూడా వచ్చి మా పరిస్థితి చూడలేదు.. మా దయనీయం ఆయన పరిస్థితిని చూసి ప్రభుత్వం మమల్ని ఆదుకోవాలి అని రైతులు వేడుకుంటున్నారు..వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్థానిక నేతలు అంటున్నారు. కల్లాల్లో, పొలాల్లో రైతులవద్దనున్న ధాన్యాన్ని
సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరిచింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించడంలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారు. యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలి. రైతులకు బాసటగా నిలవాలి. రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

సిద్దిపేట:ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామ ర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు.

ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల పక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు 10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదని తెలిపారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయని అన్నారు. 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటి వరకు 24.43 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని అన్నారు. దీని విలువ రూ. 5664 కోట్లుత అని.. చెల్లించింది మాత్రం రూ. 3163 కోట్లు అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం.. ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదని హరీశ్‌రావు తెలిపారు. టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నాయని అన్నారు. వివిధ కారణాలు చెప్పి 5 కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నదని చెప్పారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం, పది రోజుల నుంచి కొనుగోలు పక్రియ జరగడం లేదని విమర్శించారు. మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారన్నారు. ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి రైతుల మీద లేదని విమర్శించారు. అందాల పోటీలు అన్నం పెడతాయా అని ప్రశ్నించారు. దేశంలో అత్యధిక పంట పండిందని గొప్పలు చెప్పడం కాదని.. రైతుల బాధలు పట్టించుకోవాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు. పండిన పంటను కొనక రైతులను తిప్పలు పెడుతున్నారని.. అయితే డిల్లీకి.. లేకుంటే అందాల పోటీల రివ్యూలు... అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ.. రైతుల మీద లేకుండా పోయిందన్నారు. అకాల ఈదురు గాలులు, వర్షాలకు మామిడి కాయ లేకుండా మొత్తం రాలి పోయిందని అన్నారు. పత్తి రైతుల్ని కూడా ప్రభుత్వం ముంచిందని, పత్తి రైతులకు 20 శాతం మాత్రమే ఏంఎస్‌పికి తీసుకున్నారని.. మిగతా 80 శాతం బ్రోకర్లు, ప్రైవేటు మిల్లర్ల పాలు చేశారని విమర్శించారు. దాదాపు మూడు వేల కోట్ల నష్టం రైతులకు జరిగిందన్నారు.పత్తి రైతులకు జరిగిన అన్యాయంపై సీబీఐ చేత విచారణ జరపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. 48 గంటల్లో వడ్ల పైసలు ఇస్తున్నామని చెబుతున్న మంత్రి నిరూపిస్తారా అని సవాల్ చేశారు. పది రోజులలోపు పైసలు రాడమే లేదన్నారు. బోనస్ అని గొప్పగా చెప్పి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రైతు బంధు, రైతు బీమా ఆగిపోయిందని.. తక్షణమే రైతు బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేవుడు, చర్చి, దర్గా మీద సీఎంకు నమ్మకం ఉంటే రుణ మాఫీ డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ ప్రభుత్వానికి పరిపాలన సరిగా చేయడంలేదని, పాలన గాలిలో దీపంలా మారిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేల ఇన్పుట్ సబ్సిడీ అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు- చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్ఫాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు.

## రూపాయి అప్పకూడా పుట్టని పరిస్థితి

హైదరాబాద్:ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా.. సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని.. రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని సూచించారు. రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిన స్థితిలో ఉందని.. ఒక్కరూపాయి కూడా అప్పు పుట్టడం లేదని.. బ్యాంకులకు వెళితే దొంగలను చూసినట్లు- చూస్తున్నారని అన్నారు. అణాపైసా చిక్కడం లేదని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయాలనే పరిస్థితి నెలకొందని.. స్వీయ నియంత్రణ మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు.

సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టు-బడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటు-ంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు-,
అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

## పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు



హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. అప్పుడప్పుడు వానలు పడినా ఎండలు మాత్రం తగ్గేదేలే అన్నట్లు దంచికొడుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా విజృంభిచనున్నట్లు- వాతావరణ శాఖ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. మే 15 తర్వాత ఎండల తీవ్రత మరింత పెరగనుందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలకు తోడుగా 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది. 12 జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక, ఈశాన్య తెలంగాణలో మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

వికారాబాద్: వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా ఉత్పత్తి పేరుతో భూసారం దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు- ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్ధంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు. యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్దరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు- అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు- రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## అంబర్‌పేట, బిహెచ్‌ఇఎల్ ఫ్లై ఓవర్లకు మోక్షం

హైదరాబాద్: హైదరాబాద్‌లో అంబర్‌పేట ఫ్లై ఓవరు అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేట, బీహెచ్‌ఈఎల్ కూడలిలో నిర్మించిన పైవంతెనలను కేంద్ర మంత్రి
నితిన్ గడ్కరీ ప్రారంభించారు. రోడ్ల నిర్మాణం కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ దీనిని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అందరికీ నమస్కారం, బాగున్నారా..? అంటూ తెలుగులో మాట్లాడడం మొదలు పెట్టిన ఆయన అనేక అభివృద్ధి అంశాలపై స్పందించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు సరిగా సాగడంలేదని గడ్కరీ పేర్కొన్నారు. ఈ పనుల్లో తలెత్తిన సమస్యకు పరిష్కారం కనుగొన్నామని, వేగంగా పూర్తి చేయడంకోసం కొత్త కాంట్రాక్టర్‌ను నియమించామని తెలిపారు. వచ్చే పది నెలల్లో ఫ్లై ఓవర్‌ను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ భూసేకరణ వేగంగా పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటీ-, ఫార్మా రంగాల్లో అగ్రస్థానంలో ఉందని.. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఇది కేంద్ర బిందువైందని గడ్కరీ అభిప్రాయపడ్డారు. దేశంలోని అనేక నగరాల నుంచి ప్రజలు హైదరాబాద్‌ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌ను ప్రధాన నగరాలతో కలిపేలా జాతీయ రహదారుల అభివృద్ధి జరిగిందని వివరించారు. ఇండోర్-హైదరాబాద్ కారిడార్ తెలంగాణలో పూర్తయ్యిందని, మహారాష్ట్రలో కూడా పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కారిడార్‌తో 20 గంటల ప్రయాణం 10 గంటల్లో పూర్తి అవుతుందని చెప్పారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్-విజయవాడ 4 లేన్ రోడ్డు ని 6 లేన్ రోడ్డుగా మారుస్తామని చెప్పారు. నాగ్‌పూర్‌లో అందుబాటులోకి తీసుకువచ్చిన డబుల్ డెక్కర్ ఎయిర్ బస్ ను హైదరాబాద్ రింగ్ రోడ్డుపై ప్రయోగాత్మకంగా పరిశీలన చేయాలని రాష్ట్ర మంత్రులను కోరారు. ఈ బస్సులో ఎయిర్ హోస్టెస్ లాగా బస్ హోస్టెస్ కూడా ఉంటారని, సాధారణ బస్సుల కంటే 3 శాతం ఛార్జి తక్కువగా ఉంటుందని తెలిపారు. ఎలక్ట్రిక్ర్ వాహనాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని.. డీజిల్, పెట్రోల్ వాహనాలపై ఆధారం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులు వ్యవసాయంలో కూడా పర్యావరణహిత వాహనాలు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క స్మార్ట్ నగరాలతో దేశ అభివృద్ధి సాధ్యం కాదని, స్మార్ట్ గ్రామాలు అవసరం అని గడ్కరీ తెలిపారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

హైదరాబాద్‌లో ఐటీతోపాటు ఫార్మా రంగం కూడా పెద్దదే. దేశంలోని ఎన్నో నగరాల నుంచి హైదరాబాద్‌కు వస్తుంటారు. అన్ని ప్రధాన నగరాలను హైదరాబాద్‌కు కనెక్ట్ చేసేలా జాతీయ రహదారులు అభివృద్ధి చేశాం. తెలంగాణ అభివృద్ధికి మోదీ నేతృత్వంలో మేమంతా కట్టు-బడి ఉన్నాం. ఇండోర్-హైదరాబాద్ కారిడార్ తెలంగాణ పనులు పూర్తి చేశాం. మహారాష్ట్రలో కూడా పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం. ఈ కారిడార్ పూర్తయితే 20 గంటల ప్రయాణం 10 గంటల్లోనే చేయొచ్చు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ - విజయవాడ 4 లైన్ల రోడ్డును 6 లైన్లుగా మారుస్తాం. అంబర్‌పేట పైవంతెనను రూ.145 కోట్లతో, నాలుగు వరుసల్లో సుమారు 1.5 కి.మీ మేర నిర్మించగా.. చందానగర్ నుంచి బీహెచ్‌ఈఎల్ మీదుగా రామచంద్రాపురం వరకు రూ.176 కోట్లతో 1.6కి.మీ మేర బీహెచ్‌ఈఎల్ వంతెనను నిర్మించారు. నితిన్ గడ్కరీ కృషి వల్ల ఏ గ్రామానికి వెళ్లినా జాతీయ రహదారులు కనిపిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గాయన్నారు. అమెరికాను తలదన్నేలా భారత్‌లో జాతీయ రహదారులు ఉన్నాయి. నితిన్ గడ్కరీ దగ్గరకు ఏ పార్టీ ఎంపీ వెళ్లి అడిగినా కాదనకుండా ఇస్తారు. ఆయన్ను ఫ్లై ఓవర్ల మంత్రి అని కూడా పిలుస్తుంటారు.

అంబర్‌పేట ÷-లఫ్లైఓవర్ ప్రారంభించుకున్నప్పటికీ సర్వీస్ రోడ్డు అసంపూర్తిగానే ఉంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి కాకపోవడంతో సర్వీస్ రోడ్డు పూర్తి కాలేదు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆయా ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి చేయాలి' అని అన్నారు. నో అనే మాట గడ్కరీ నోటి నుంచి రాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఉప్పల్, కొంపల్లి కారిడార్‌లు వేగవంతం చేయాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, కరీంనగర్ హైవేను జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. ఇదిలావుంటే అంబర్‌పేట పైవంతెన ప్రారంభోత్సవ సమయంలో ఉద్రిక్తత చోటు- చేసుకుంది. కాంగ్రెస్, భాజపా శ్రేణుల మధ్య తోపులాట చోటు- చేసుకుంది. భాజపా నాయకులు మోదీ..మోదీ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు పోటీగా నినాదాలు అందుకున్నారు.

# 17 రోజుల సమ్మె ఒప్పందాల జీవోల జారీకై ధర్నా.

## బెనిఫిట్స్ లేకుండా రిటైర్మెంట్ చేయడం హేయమైన చర్య.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




మున్సిపల్ ఉద్యోగ కార్మికులు గత సంవత్సరం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త 17 రోజుల సమ్మె కాలంలో అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేలు మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 11వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 17 రోజుల సమ్మె ఫలితంగా ప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచుతామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ క్రింద 75 వేల రూపాయలు చెల్లిస్తామని, దహన సంస్కారాల ఆర్థిక సహకారాన్ని 20 వేలు చెల్లిస్తామని, ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతామని మరియు తదితర అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకొని నేటికీ ఏడాదిన్నర కావస్తున్న నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సమ్మె కాలపు ఒప్పందాల జీవోలను జారీ చేయడంలో నిర్లక్ష్యం వహించడం తగదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా 60 సంవత్సరాలు నిండాయనే నెపంతో కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేయడం హేయమైనా చర్యని,అలాగే స్థానిక మున్సిపాలిటీలో ప్రతినిత్యం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తూ శ్రమిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికార పాలకవర్గాలు చిత్తశుద్ధి కనపరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి అధికార,పాలకవర్గాలు కృషి చేయాలని లేని పక్షంలో రాబోవు కాలంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కాలువ నాగేంద్రబాబు, పట్టణ నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్,యూనియన్ అధ్యక్షుడు పులి శ్యామ్ ప్రవీణ్,ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య,తేళ్ల కిరణ్, పి.పి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పరిశీలించారు

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బస్వాపూర్ సెంటర్ లో గన్ని బ్యాగ్ లు తేమ శాతం కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషిన్స్, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్ఫలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతులతో మాట్లాడారు ధాన్యం లోడ్ చెయ్యడం కోసం లారీలు కొరత ఉందని తెలపగా ట్రాన్స్పోర్ట్ కాంటాక్టర్ లతో మాట్లాడి సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంటే విధంగా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు.

కలెక్టర్ వెంట్ల డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, సెంటర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి పట్టణం 32 వ వార్డుకు చెందిన కీ" శే డా" ఏషమోని రవి కుమార్ (MBBS M.D FORENSIC) గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది . ఇట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. వనపర్తి పట్టణం 28 వ వార్డుకు చెందిన కీ" శే గుడి బండ ఎల్లా రెడ్డి ( రిటైర్డ్ మున్సిపల్ మేనేజర్) రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పులమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి గులం ఖాదర్ రవి ప్రకాష్ రెడ్డి చిట్యాల రాము వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి మండల ఉపాధి హామీ పథకం ఈసిగా రాజశేఖర్ నియామకం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కన్సల్టెంట్ ఇంజనీరింగ్ ఇన్చార్జి గా రాజశేఖర్ ను నియమించినట్లు తుగ్గలి మండల ఏపీవో హేమ సుందర్ తెలియజేశారు. పూర్వం ఈసిగా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ పత్తికొండకు బదిలీ కావడంతో, తుగ్గలి మండలంలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ ను ఇంచార్జ్ ఈసిగా జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారని ఏపీఓ తెలియజేశారు.ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా తన విధులను నిర్వహిస్తానని ఈసీ రాజశేఖర్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఏపీవో హేమ సుందర్ కు,మండల టెక్నికల్ అసిస్టెంట్ల కు,సిఓ లకు,ఉపాధి హామీ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# కావలి మారుతోంది చూస్తున్నారుగా...!

**ఉదయం న్యూస్**



ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారి ప్రత్యేక ప్రణాళికతో కొత్త రూపు సంతరించుకోనున్న పట్టణ రోడ్ మార్జిన్లు జనతాపేట వద్ద నుంచి కావలి వెస్ట్ డెడ్ ఎండ్ వరకు ఉదయగిరి రోడ్ కు ఇరువైపులా ఏకరీతి కొలతలు, డిజైన్లతో దుకాణాలు ఏర్పాటు, మున్సిపాలిటీ నియంత్రణలో అద్దె ప్రాతిపదికన మార్జిన్ వ్యాపారులకు కేటాయింపుతొలివిడతలో 350 కి పైగా ఏర్పాటు, క్రమంగా మద్దూరుపాడు-ముసునూరు మధ్య 9 కిలోమీటర్లు పొడవునా వీలున్న చోట్ల అదే తరహాలో ఏర్పాటుమార్కెట్ వ్యవస్థను వికేంద్రీకరించడం, రోడ్ మార్జిన్లను క్రమ పద్ధతిలో ఉంచి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడడం, వీధులు చూడ చక్కగా చేయడం అసలు లక్ష్యంఎంక్రోచ్ మెంట్ టాక్స్ కి బదులుగా నెల నెల మున్సిపాలిటీకిరూ.5 వేల వరకు అద్దె చెల్లించే విధానాన్ని వ్యవస్థీకృతం చేయడంప్రయోగాత్మకంగా చేస్తోన్న దుకాణాలను సోమవారం అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యేహర్షం వ్యక్తం చేస్తోన్న రోడ్డు మర్గిన్ వ్యాపారులు...ప్రజలు

# రక్త దానం, అవయదానం చేసి ప్రాణదాతలు కండి.

**ఉదయం న్యూస్ వనపర్తి .**



49 సార్లు రక్తదానం చేసిన P.E.T మురళి కృష్ణకు అభినందనలు బి సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి. 49 వ సారి రక్తదానం చేస్తున్న P.E.T మురళీకృష్ణ కు ఘనంగా సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్.ప్రజలకు అత్యవసరమైన సేవలలో ఒకటైన రక్తం ఇది ఒకరు తయారు చేసేది కాదు ఒకరూ ఇస్తేనే వస్తుంది అలాంటిది 49 సార్లు ఇచ్చి 49 మందిని రక్షించిన మురళీకృష్ణ సమాజానికి ఎంతో సేవ చేశాడని, రక్తదానం చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని కొత్త రక్తం వచ్చి మన ఆరోగ్యం బాగుపడుతుందని కనుక ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఆపదలో ఉన్న వ్యక్తులకు ఉపయోగపడి జీవితాంతం రుణపడి ఉంటారని, రక్తదానం చేయాలని మురళి కృష్ణుడు లాంటి వారిని ప్రోత్సహించి ఆపదలో ఉన్న ప్రజలను కాపాడాలని ఐక్యవేదిక తరపున విన్నవించుకుంటున్నామని సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు ex m.e.o ధర్మారెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు అహ్మద్, ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, నాయకులు గౌనికాడి యాదయ్య, కురుమూర్తి,శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రేపు సాయంత్రంలోగా రైతులకు పరిహారం

అమరావతి, మే 5 :- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రేపు సాయంత్రంలోగా పరిహారం అందజే యాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా సచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 2,224 హెక్టార్లలో వరిపంట నష్టంఅకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు.

# విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు...




**డుంబ్రిగుడ మే 5( ఉదయం న్యూస్):**

మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని ప్రతి ఒక్క విద్యార్థులు గ్రంథాలయాన్ని ఆశ్రయించి వారి యొక్క విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆమె చెప్పారు. విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ ల స్థాపన

## విజన్ ఉంటేనే అభివృద్ధి...

## ఓర్వకల్లు గుట్టపాడు ఎంఎస్ఎంఈ ప్రారంభోత్సవంలో పరిశ్రమల మంత్రి టీజీ భరత్...

**కర్నూలు, మే 5: మే 5( ఉదయం న్యూస్):**




- రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు..సోమవారం ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామం వద్ద 38.47 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు...ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడం అనే గొప్ప ఆలోచన దేశంలో ఎవరికి రాలేదని కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి వచ్చిందని దాన్ని కార్యరూపంలో పెడుతున్నామని మంత్రి తెలిపారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 గురించి ముఖ్యమంత్రి మాట్లాడినప్పుడు అందరు అపహస్యం చేశారని, ఆ విజన్ ఇప్పుడు హైదరాబాద్ ను చాలా అభివృద్ధి చేసిందని కావున విజన్ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఒకప్పుడు 60% మార్కులు వస్తేనే ఎక్కువ అనుకునేవాళ్లు ఇప్పుడు 99% మార్కులు వస్తున్నాయి కావున సరైన శిక్షణ, చదువు ఉంటేనే ఉద్యోగాలు వస్తాయన్నారు.కావున ఈ ప్రాంతంలోని యువత కు శిక్షణ కార్యక్రమాలు నేర్పించి స్థానికులకు ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఓర్వకల్లులో పైలట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని దానికి ఖర్చు ఎక్కువగా ఉన్నప్పటికీ త్వరగా మంచి సంపాదన ఉంటుందని కావున పైలట్ కోర్సులు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పార్కుకు అవసరమైన దూపాడు-బేతంచెర్ల రైల్వే స్లైడింగ్ కి అనుమతులు వస్తున్నాయని తెలిపారు. అనంతపురం- కర్నూలు ఇండస్ట్రియల్ జోన్ చేస్తున్నామని తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ హబ్ కోసం ఏర్పాటు చేస్తున్న నీటి సౌకర్యం పనులు 90% పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వం అని పరిశ్రమల స్థాపన కు 9 లక్షల కోట్ల రూపాయలు క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన మేరకు పరిశ్రమలు తీసుకుని వచ్చి 20 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాకుండా ఉండిన టిసిఎస్ ,ఆర్సెలర్ మిట్టల్ కంపెనీలు,14 వేల కోట్ల విలువైన సెమీ కండక్టర్ ప్రాజెక్ట్ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి లోకేష్ వల ఆంధ్రప్రదేశ్ కు ఇప్పుడు వస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన పరిశ్రమల ప్రోత్సాహంతో తెలంగాణలో పదివేల మహిళలతో ఇప్పుడు పనిచేస్తున్న ఆ కంపెనీ మన రాష్ట్రానికి కూడా వస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు... చిన్న తరహా పరిశ్రమల పార్కులు, స్టార్ట్ అప్ లు ఆ విధంగా ఎవరైతే ఎంఎస్ఎంఈ లుగా మారాలనుకుంటున్నారో వారందరికీ ఒక అవకాశం కల్పించేందుకు గాను 7 నియోజకవర్గాలలో భూమిని గుర్తించడం జరిగిందన్నారు.. ఈరోజు మొట్టమొదటిగా జిల్లాలో ఉన్నటువంటి 7 నియోజకవర్గాలకు గాను పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడు గ్రామంలో ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు... ఈ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ 69 ప్లాట్స్ తో ప్రారంభించుకుంటున్నామన్నారు.. రానున్న 5 సంవత్సరాల్లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.. ఓర్వకల్లు మండలం చాలా అభివృద్ధి చెందుతున్న మండలమని కలెక్టర్ తెలిపారు... ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో పైలట్ శిక్షణ కేంద్రాలను తీసుకొని వచ్చేందుకు మంత్రి వర్యులు కృషి చేస్తున్నారన్నారు...

# ఉచితంగా గిరిజనులకు కంటి శస్త్ర చికిత్సలు...

**డుంబ్రిగుడ మే 5(ఉదయం న్యూస్):**




ప్రపంచ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో మండలంలోని కొర్రాయి పంచాయితీ బొందుగూడ గ్రామ గిరిజనులకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారని సర్పంచ్ కొమ్ములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 23వ తేదీన ప్రపంచ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారని, కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న కొంతమంది గిరిజనులకు కంటిచూపు శస్త్ర చికిత్స అవసరమైన వారికి నేడు ప్రపంచ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో ఉచితంగా సుమారు పదిమంది గిరిజనులకు కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ఉచితంగా బస్సులో పంపిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సమితి నియోజకవర్గ చైర్మన్, ప్రపంచ మానవ హక్కుల జిల్లా కన్వీనర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం

# మంచూరు డిసిసిబి ఛైర్మన్ పదవితో బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలపడేనా ?

**ఆసక్తిగా చూస్తున్న టిడిపి నాయకులు కార్యకర్తలు 25 సంవత్సరాలుగా బద్వేలు నియోజకవర్గంలో ఎగరని తెలుగుదేశం పార్టీ జెండా బద్వేలు రిజర్వు అయిన తర్వాత తెలుగుదేశం పార్టీకి గడ్డు కాలం ఒకప్పుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కంచుకోట ఇప్పుడు ఆ పార్టీకి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో చుక్కల టిడిపి యువనేత మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి పాదయాత్ర చేసిన ప్రయోజ సున్నా ఇప్పుడు అందరి ఆశలు డిసిసిబి ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పైనే**

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు నియోజకవర్గంలో గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం లేదు దీనికి అనేక కారణాలు చెప్పవచ్చు ఒకప్పుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు బద్వేల్ అసెంబ్లీ రిజర్వ్ అయిన తర్వాత జరిగిన 5 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కసారి కూడా తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేదు దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి బ్రతికి ఉన్నంత వరకు బద్వేలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి కంచుకోట ఆయన మరణించిన తర్వాత ఆయన కూతురు విజయమ్మకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇచ్చి ఉప ఎన్నికల్లో ఆమెను గెలిపించుకున్నారు ఆ తరువాత తెలుగుదేశం పార్టీకి ఇప్పటివరకు గెలుపు అనేది లేదు తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు అసెంబ్లీ స్థానం బిజెపికి ఇవ్వడం జరిగింది తెలుగుదేశం జనసేన పార్టీలు బిజెపి అభ్యర్థికి పూర్తి మద్దతు ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి విజయం దోబూచులాడుతుంది రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో బద్వేల్ నియోజకవర్గం సంబంధించి ఆ పార్టీ సీనియర్ నాయకుడు మంచూరు సూర్య నారాయణరెడ్డి కి నామినేట్ పదవి వారం రోజులు క్రితం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరిగింది సూర్యనారాయణ రెడ్డిని డిసిసిబి ఛైర్మన్గా నియమించారు ఇప్పుడు సూర్యనారాయణ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ నాయకుల ఆశలన్నీ ఉన్నాయి సమర్ధుడైన వ్యక్తికి ముఖ్యమంత్రి జిల్లా స్థాయి పదవి ఇచ్చి తగిన గుర్తింపు ఇచ్చారని పార్టీ నాయకులు కార్యకర్తలు గత వారం రోజులుగా సంబరాలు చేసుకుంటున్నారు సూర్యనారాయణ రెడ్డి అందరికీ కావలసిన వ్యక్తి గత 32 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తున్నారు బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం వేమలూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి ప్రముఖ కాంట్రాక్టర్. బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ గత 25 సంవత్సరాలుగా విజయం సాధించకపోవడానికి రాజకీయ విశ్లేషకులు కూడా ఇప్పటికీ ఒక అంచనాకు రాలేక పోతున్నారు వరుస ఓటములు తెలుగుదేశం పార్టీని కృంగదీస్తున్నాయి ఈ ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తామని జరిగిన 5 ఎన్నికల్లో చెప్పుకోవడమే తెలుగుదేశం పార్టీ నాయకుల వంతు అయింది ఫలితంగా ఆ పార్టీ కీలక నాయకులు ప్రజల్లో ముఖ్యంగా పార్టీ నాయకుల్లో పలచ బడుతున్నారు బద్వేలు నియోజకవర్గంలో వరుసగా ఐదు సార్లు తెలుగుదేశం పార్టీ ఓటమి పాలు కావడానికి అనేక కారణాలు చెప్పవచ్చు సమర్థులైన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుంది పార్టీ నాయకులు కొందరు భజన బృందాలుగా మారి కీలక నేతలను ఇప్పటికీ తప్పుదోవ పట్టిస్తున్నారు ఇది ఇప్పటికీ కొనసాగుతుంది తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బద్వేల్ నియోజకవర్గం టిడిపి కీలక నాయకులపై అసంతృప్తితో ఉన్నారు ఈ విషయం ఎన్నోసార్లు బట్టబయలైంది రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బద్వేల్ నియోజకవర్గం లో పాదయాత్ర చేసినప్పుడు 2024 ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ గెలవకపోతే పార్టీ ప్రధాన కార్యాలయానికి రావద్దని బద్వేలు టిడిపి కీలక నేతలకు హుకుం జారీ చేశారు ఈ విషయాన్ని బహిరంగ సభలోనే నారా లోకేష్ ప్రకటించారు లోకేష్ పాదయాత్ర సమయంలో మంచూరు సూర్యనారాయణ రెడ్డి కీలకంగా మారి అన్ని తానై చూసుకున్నారు లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయడంలో సూర్యనారాయణ రెడ్డి కీలక పాత్ర పోషించారని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు ఒక దశలో సూర్యనారాయణ రెడ్డికి బద్వేలు టిడిపి బాధ్యతలు అప్పగిస్తారని అప్పట్లో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం జరిగింది. కానీ అది ప్రచారంగానే మిగిలింది జిల్లా స్థాయిలో మంచూరు సూర్యనారాయణ రెడ్డి డిసిసిబి ఛైర్మన్ పదవి సాధించారంటే ఆయన రాజకీయ చతురతను అర్థం చేసుకోవాలి సూర్యనారాయణ రెడ్డి రాజకీయాల్లో కింగ్ అని చెప్పాలిడిసిసిబి ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేనా ?బద్వేలు నియోజవర్గం తెలుగుదేశం పార్టీలో సూర్యనారాయణ రెడ్డి

బలమైన నాయకుడుగా మారబోతున్నారా !

బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని అందులో భాగంగా ప్రత్యేక ప్రణాళికతో ఎప్పటికప్పుడు ఆయా మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతూ పావులు కదుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి మండలంలో ను, గ్రామాల్లోను దీటుగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా విద్యా కమిటీ ఛైర్మన్ ల ఎంపికలో తమదైన శైలిలో వ్యూహ రచన గావించారు. . వైసిపి హయాంలో జరిగిన కబ్జాలను వెలికి తీసే దిశగా చర్యలు చేపడుతూ మరోవైపు తెలుగుదేశం పార్టీకి గౌరవం పెంచేదిశగా కార్యకర్తలు నడవాలంటూ హెచ్చరికలు జారీ చేస్తూనే వస్తున్నారు. ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన తాను ముందు ఉంటానంటూ.. చేపడుతున్న చర్యల్లో భాగంగా ఏర్పడుతున్న పలు అపోహలను తుడిచిపెట్టే దిశగా సూర్యనారాయణ రెడ్డి కార్యాచరణను చేపట్టారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ గ్రామస్థాయి నుంచి టిడిపిని బలోపేతం చేసే దిశగా సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాస్థాయిలో సభ్యత్వ నమోదులో బద్వేలును కూడా ముందువరుసలో ఉండేలా చేస్తూ .కూటమి నాయకులను సైతం కలుపుకొని ముందుకు సాగుతున్న ముమ్మర ప్రయత్నాలు ఇప్పటినుంచే కొనసాగిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు మంచూరు సూర్యనారాయణ రెడ్డి అతి త్వరలో తెలుగుదేశం పార్టీలో బలమైన నాయకుడిగా మారవచ్చని రాజకీయ పరిశీలకులు ఇప్పటినుంచి అంచనా వేస్తున్నారు



## మహానాడుకు ఏర్పాట్లు ఏర్పాట్లు చేస్తున్న మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ ఇంచార్జిలు

బద్వేలు ఉదయం ప్రతినిధి

కడప జిల్లాలో టీడీపీ మహానాడు నిర్వహించేందుకు సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలోని భూములను... పార్టీ అధిష్టానం అనుమతితో తెలుగుదేశం నేతలు ఎంపిక చేశారు. ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, రాంగోపాల్ రెడ్డి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు, వాస్తు సిద్ధాంతి జయరామిరెడ్డి కడపలో పలు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. చివరికి సీకే దిన్నె మండంలోని భూములను ఎంపిక చేశారు. మహానాడు ప్రాంగణం, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ కు స్థలాలను గుర్తించారు. ఈ స్థలం కడపను తిరుపతి, చిత్తూరు, అనంతపురం, హైదరాబాద్ మార్గాలతో కలిపేదిగా ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ద్వారా భూముల యాజమానుల నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకున్నారు. ప్రత్యేక సమావేశంలో శాటిలైట్ మ్యాప్ ద్వారా మహానాడుకు అవసరమైన స్థలాల వివరాలను బృందానికి ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి వివరించారు. మరింత స్థలం అవసరమైనా రైతుల అనుమతి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 7న పనులకు భూమిపూజ నిర్వహించి శరవేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ నెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడు జరగనుంది.

# రాజీవ్ రహదారిని నేషనల్ హైవేగా మార్చేందుకు కేంద్రం సిద్ధం:

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఆ కాంట్రాక్టర్ తో ఉన్న సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించుకోవాలికోమటిరెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకోవాలి. అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు కేంద్రం సిద్ధంఎన్నికల వరకే రాజకీయాలు ఆ తరువాత తెలంగాణ అభివృద్దే మోదీ సర్కార్ లక్ష్యం.గత పాలకులు వెనుకబడేసిన జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్మోదీ పాలనలో ఆదిలాబాద్ సహా రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.జాతీయ రహదారుల కోసమే లక్షా 25 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ దే గడ్కరీ మంచి మనసున్న మనిషి.పార్టీతో బేధం లేకుండా ఎవరు వెళ్లినా పనులు చేస్తారుసిర్పూర్ కాగజ్ నగర్ బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు:హైదరాబాద్-కరీంనగర్ - మంచిర్యాల రాజీవ్ రహదారి నాగుపాములా అధ్వాన్నంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. క్వాలిటీ లేకుండా పనులు చేయడంవల్లే ఈ పరిస్థితి ఉత్పన్న మైందన్నారు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఈ మేరకు నితిన్ గడ్కరీ హామీ కూడా ఇచ్చారని తెలిపారు. అయితే ఆ రోడ్డుకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ చూపాలని సూచించారు.

కొమరం భీం జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ లో రూ.6100 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పలు రహదారులకు కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీలు వంశీ, నగేశ్ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగించేందుకు వేదిక వద్దకు రాగానే సభకు హాజరైన వేలాది మంది ప్రజలు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణలో మరిన్ని రోడ్ల నిర్మాణాలను ప్రారంభించేందు కోసం ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉంది. దాదాపు 6 వేల 100 కోట్ల రూపాయలతో 167 కి.మీ. మేర మొత్తం 26 ప్రాజెక్టుల పనులకు సంబంధించిన కార్యక్రమాలను జాతికి అంకితం చేయడంతోపాటు శంకుస్థాపన చేస్తుండటం సంతోషంగా ఉంది.

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఒకప్పుడు వెనుకబడిన జిల్లా. రోడ్లు, రహదారుల వ్యవస్థ ఘోరంగా ఉండేది. కరీంనగర్ నుండి ఇక్కడికి గంటన్నరలోపే వచ్చాను. తెలంగాణలో ఎక్కడికైనా సరే పొద్దున్నే పోయి పని చూసుకుని మళ్లీ సాయంత్రానికి ఇంటికి రాగలుగుతున్నాం. దీనికి కారణమేంటి? ఒక్కసారి పదేళ్ల క్రితానికి, ఇప్పటికీ ఉన్న తేడాను గుర్తు చేసుకోండి. ఆదిలాబాద్ వెనుకబడిన ప్రాంతం కాదు. గత పాలకులు వెనుకబడేసిన జిల్లా. మోదీ ప్రభుత్వం వచ్చాక శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

గత 10 ఏళ్లలో మన తెలంగాణ రాష్ట్రానికే జాతీయ రహదారుల నేషనల్ హైవేస్, అభివృద్ధి కోసం 1 లక్షా 25 వేల 485 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. తెలంగాణపట్ల మన మోదీ, మన గడ్కరీ ఎంత ప్రేమ ఉందో ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి, మోదీ ప్రధాని కాకముందు అంటే 1947 నుండి 2014 వరకు గత 67 ఏళ్లలో, 2500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారులు మాత్రమే ఉండేవి. కానీ మోదీ హయాంలో గడ్కరీ పుణ్యమా అని పదేళ్లలో 5200 కిలోమీటర్లకు పెరిగాయి. అంటే రెట్టింపు స్థాయిలో నేషనల్ హైవేస్ విస్తరించాయి. అనేక జాతీయ రహదారి ప్రాజెక్టులు, కీలక ఎకనామిక్ కారిడార్లు, పర్యాటక ప్రోత్సాహక ప్రాజెక్టుల అభివృద్ధి శరవేగంగా సాగుతోంది. దేశ అభివృద్ధిలో తెలంగాణ ప్రత్యేకించి హైదరాబాద్ కీలకపాత్ర పోషిస్తోందంటే మౌలిక సదుపాయల కల్పనవల్లే సాధ్యమైంది.

గడ్కరీ వద్దకు ఏ ప్రతిపాదన తీసుకెళ్లినా కాదు, లేదు అనుకుండా నరాజ్ చేయకుండా పనులు చేసి పంపిస్తారు. బీజేపీకే కాదు ఏ మంత్రి, ఎంపీ వెళ్లినా పనులు చేస్తారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఇదే చెప్పారు. కోమటిరెడ్డి భోళా మనిషి. మనసులో ఉన్నది చెబుతారు. పనులు చేయించుకుని వస్తారు. ఇక్కడున్న మంత్రులకు, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. రాష్ట్ర అభివృద్ధికి మేం పూర్తి సిద్ధం. సహకరిస్తాం. అనేక సందర్భాల్లో మోదీ ఇదే మాట చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అన్ని రాష్ట్రాల అభివృద్దే లక్ష్యమని చెప్పారు. తల్లి భారత మాతను విశ్వగురుగా తీర్చిదిద్ది 2047 నాటికి దేశాన్ని నెంబర్ వన్ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ విషయంలో పార్టీలకు అతీతంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలతో కలిసి అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

వెంకట్ రెడ్డి, గడ్కరీ ప్రామిస్ చేశారు. హైదరాబాద్ నుండి మంచిర్యాల రోడ్డు వరకు రాజీవ్ రహదారి నాగుపాములా ఉండే. క్వాలిటీ లేకుండా పనులు చేశారు. రహదారి బాగాలేదు. దయచేసి ఆ కాంట్రాక్టర్ తో మాట్లాడండి. ఆ సమస్యను పరిష్కరిస్తే రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. గడ్కరీ కూడా హామీ ఇచ్చారు. వెంటనే ఈ విషయంలో కోమటిరెడ్డి చొరవ తీసుకోవాలని కోరుతున్నా.

## హైడ్రాకు త్వరలో కొత్త పోలీస్ స్టేషన్:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



హైడ్రా స్పెషల్ పోలీస్ స్టేషన్ ను ఈ నెల 8వ తేదీ నుంచి అందు బాటులోకి రానుంది రాణిగంజ్ లోని బుద్ధభవన్ ను ఆనుకుని ఉన్న భవ నంలోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తో కలిపి రెండు అంతస్తుల్లో ఇది ఏర్పాటు కానుంది,ఈ నెల 8వ తేదీ న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

సర్కారు ఆస్తులను కాపాడే క్రమంలో అక్కడక్కడ ఆస్తులు కబ్జాలకు, ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించిన తర్వాత హైడ్రా కూల్చి వేతలు చేపట్టినా, అందుకు బాధ్యులైన వారిపై అమీన పూర్, శేరిలింగంపల్లి తదితర పోలీస్ స్టేషన్లలో ఇప్పటి వరకు నమోదైన 48 కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసే అవకాశమున్నట్లు తెలిసింది. వీటిలో ముఖ్యంగా నార్నే సంస్థతో పాటు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తదితరులపై నమోదైన కేసులున్నాయి. ముఖ్యంగా హైడ్రాకు పోలీస్ స్టేషన్ లేకపోవటంతో కబ్జాలకు పాల్పడిన ఆక్రమణదారులపై హైడ్రా వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయించింది.

పోలీస్ స్టేషన్ అందుబా టులోకి వచ్చిన తర్వాత ఆక్రమణలు, కబ్జాలకు సంబంధించిన హైడ్రానే నేరుగా కేసులు నమోదు చేసి, నాంపల్లి కోర్టు కాంప్లెక్స్ లో హైడ్రాకు కేటాయిం చిన ప్రత్యేక కోర్టు ముందు నిందితులను హాజరు పర్చనున్నారు.

## నంగునూరు మండలంలో దర్గాపల్లి లో అకాల వర్షానికి నష్టపోయిన

మామిడి తోటలను పరిశీలించిన మాజీ మంత్రి హరీశ్ రావు:



నంగునూరు ప్రతినిధి, ఉదయం న్యూస్

సిద్దిపేట నియోజకవర్గంలో 1,800 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగిందివ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖ, రెవెన్యూ శాఖ, అధికారులు ఎన్యుమరేషన్ చేసి తక్షణమే సహాయం అందించాలి.

రైతులు ఇప్పటికే పంట నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి. రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కోరుతున్నాను

ముఖ్యంగా పండ్ల తోటలు, మామిడి తోట రైతులు తీవ్రంగా నష్టపోయారు. తీవ్రమైన గాలితో కూడిన వర్షం రావడం వల్ల మామిడి పంట 1800 ఎకరాల్లో నష్టపోయింది.

గత నెలలో వరుసగా ఐదుసార్లు అకాల వర్షాలు కురిసాయి. మునుపు ఎన్నడూ చూడని విధంగా తీవ్రమైన గాలితో వర్షం కురిసింది. దీంతో వరి, పండ్లతోటలు సహా అన్ని పంటలు నష్టపోయాయి.

తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.

# ఆళ్లగడ్డలో కొత్త కొత్త రౌడీలు గుండాలు పెరిగిపోతున్నారు: బీరువాళ్ళ భాష

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ నియోజకవర్గం రౌడీలు గుండాల రహిత నియోజక వర్గం గా పోలీసులు పాలకులు తీర్చిదిద్దాలని ప్రముఖ సామా జిక కార్యకర్త సంఘసంస్కర్త బీరువాళ్ళ భాషా పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో గత పది మాసాల నుండి అరాచకాలు మితిమీరిపోతున్నాయని పట్టపగలు, మిట్ట మధ్యాహ్నం నట్టి నడిరోడ్డు మీదనే దాడులు, దౌర్జన్యాలు దొంగతనం కూడా జరుగుతు న్నాయని అన్నారు.. ప్రతి నిత్యం ప్రజా సేవలో ఉంటూ కుల మతాలకు అతీతంగా అనాధ శవాలు ఎవరైనా చనిపోయిన వాళ్ళ మతాచా రాల ప్రకారం అంత్యక్రియలను నిర్వహిస్తూ సామాజికంగా ఏవైనా సమస్యలు వస్తే ప్రజా సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలను ఐక్యం చేసుకొని ఆ సమస్యపై పోరాటం చేసే నాపై, నా కుటుంబం పై, నా ఆస్తులపై దాడులు జరుగుతుండడం తనను ఎంతో కలిచి వేస్తున్నాయని ప్రజా సేవకుడు బీరువాల భాష ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తమ కుటుంబం పై దాడి చేయడమే కాకుండా ఇంట్లోకి దూరి విలువైన వస్తు సామాగ్రిని దొంగలించిన దొంగలపై అప్పటి పోలీసులు నామమాత్రపు కేసులు రిజిస్టర్ చేసి చేతులు దులుపుకున్నా రని అన్నారు. ఇప్పటికీ తన ఇంటిలో దొంగతనం జరిగిన వస్తువులు తనకు ఇప్పించలే దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ నియోజక వర్గం రౌడీలు, గుండాల రహిత నియోజక వర్గం గా పోలీసులు, పాలకులు తీర్చిదిద్దాలని ప్రముఖ సామా జిక కార్యకర్త సంఘసంస్కర్త బీరువాళ్ళ భాషా మీడియా ముఖంగా డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ పట్టణంలో గత పది మాసాల నుండి అరాచకాలు మితిమీరిపోతున్నాయని పట్టపగలు, మిట్ట మధ్యాహ్నం నట్టి నడిరోడ్డు మీదనే దాడులు, దౌర్జన్యాలు దొంగతనలు జరుగుతు న్నాయని అన్నారు.. ప్రతి నిత్యం ప్రజా సేవలో ఉంటూ కుల మతాలకు అతీతంగా అనాధ శవాలు ఉంటే చనిపోయిన వాళ్ళ మతా చారాల ప్రకారం అంత్య క్రియలను నిర్వహిస్తూ ప్రజా సేవ చేస్తున్నానని అన్నారు. సామాజికంగా ఏవైనా సమస్యలు వస్తే ప్రజా సంఘా లు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలను ఐక్యం చేసుకొని ఆయా సమస్యలపై పోరాటం చేసే నాపై, నా కుటుంబం పై, నా ఆస్తులపై దాడులు జరుగుతుండడం తనను ఎంతో కలిచి వేస్తున్నాయని ప్రజా సేవకుడు బీరువాల భాష ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తమ కుటుంబం పై దాడి చేయడమే కాకుండా ఇంట్లోకి దూరి విలువైన వస్తు సామాగ్రిని దొంగలించిన దొంగలపై అప్పటి పోలీసులు నామమాత్రపు కేసులు రిజిస్టర్ చేసి చేతులు దులుపుకున్నారని ఇప్పటికీ తన ఇంటిలో దొంగతనం జరిగిన వస్తువులు తనకు ఇప్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



వైసిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి బంధువులమంటూ గతంలో హల్చల్ చేసి రౌడీయిజం చేసి తనను తన కుటుంబానికి ఇబ్బంది పెట్టిన బాల నాగిరెడ్డి ముఠానే.. ఇప్పుడు కూడా రూ. 1,50,000 విలువైన కారును కాల్చి దౌర్జన్యకాండకు దిగుతున్నాడని తనకు అనుమానం కలుగుతుందని అన్నారు. ముఖ్యంగా గత నెల 23వ తేదీన సామాజిక అంశంపై కుల సంఘాలు, మత సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో ఐక్యంగా కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంలో తనను మానసికంగా కృంగదీయాలని తనకు చెందిన ఒక కారును కాల్చి వేశారని అన్నారు. గడిచిన 10 నెలల కాలం నుండి ఆళ్లగడ్డ పట్టణంలో కొత్త కొత్త రౌడీలు, గుండాలు, దౌర్జన్య కారులు పట్టపగలు మిట్ట మధ్యాహ్నం నట్టి నడిరోడ్డు మీదనే దాడులకు తెగబడుతున్నారని.. ప్రశ్నించిన వారిపై తమ జులుం ప్రదర్శిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేసే రౌడీషీటర్ లని దొంగలను తక్షణమే పోలీసులు, పాల కులు స్పందించి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవ డమే కాక పిడి యాక్ట్ పెట్టి వారిని రాష్ట్ర బహిష్కరణ చేసి నియోజకవర్గ ప్రజలకు శాంతిని ప్రసాదించాలని మీడియా ముఖంగా బీరువాళ్ళకు భాష కుటుంబ సమేతంగా కోరుకున్నారు. త్వరలోనే తన కుటుంబ సభ్యులు తన అభిమానులతో కలిసి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తామని అన్నారు. కాకపోతే ఇప్పటికే పలుమార్లు మీడియా ముఖంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి గుండాలు రౌడీలు దౌర్జన్యకారుల గురించి తాను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లిన ఎమ్మెల్యే స్పందించకపోవడంపై ఎంతో ఆశ్చర్యాన్ని, ఆందోళనను భయాన్ని కలగజేస్తున్నాయని కలవరపడ్డారు. కార్యక్రమంలో అఖిలభారత రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమ్మడాల రమణ, పల్లె శేఖర్, నూరు భాష, బైజాన్, టైగర్ శశావలి, అబ్దుల్ ఖాదర్, బీరువాళ్ళ భాష యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరవధిక సమ్మె కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారం కొరకు చేపట్టిన నిరవధిక సమ్మె లో భాగంగా 8 వరోజు కార్యక్రమాల్లో గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన ఉద్యోగుల పట్ల ఇలా మాట్లాడటం భావ్యం కాదు అని విచారణ వ్యక్తపరుస్తూ ఇప్పటికైనా మంత్రిగారు మరియు అధికారులు సంఘ నాయకులతో చర్చించి మా సమస్యలు విని మానవతదృక్పథంతో పరిష్కార మార్గాన్ని ప్రకటించాలని కోరుతున్నాము. ఈ క్రమంలో తాము అడుగుతున్న వేతన సవరణ అంశం కానీ, పెండింగ్ బకాయిలు కానివండి ఇది కూడా గొంతెమ్మ కోరికలు కాదు అని, 6 సంవత్సరాలుగా ఒక్క రూపాయి వేతనం పెరగకపోగ రెండు సంవత్సరాలుగా ఉన్న బకాయిలు కోసం ఇలా సమ్మె రూపంలో ప్రభుత్వానికి నా బాధను వ్యక్తపరుస్తూ ఇప్పటికైనా మా ఘోష మా ఆవేదన పట్టించుకొని పరిష్కరించాలని తెలియజేశారు. అలాగే కొన్ని సోషల్ మీడియా లో మా సి హెచ్ ఓ లు ఇతర కేడర్లను కించపరుస్తూ కామెంట్స్ పెట్టారు అని వచ్చిన అభియోగం అనేది పూర్తిగా ఎవరో కావాలని కొత్తగా అకౌంట్ ఓపెన్ చేసుకొని కేడర్ల మధ్య చిచ్చు పెట్టే రీతిగా రెచ్చగొట్టే ధోరణిలో వ్యాఖ్యలు చేయడం గమనించి మా అసోసియేషన్ తరుపున ఆ అకౌంట్ మీద సైబర్ క్రైమ్ నందు కంప్లైంట్ చేయడం జరిగింది, జరిగిన సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తపరుస్తూ.. ప్రజారోగ్య వ్యవస్త లో పనిచేస్తున్న మన అందరం ఒక కుటుంబం లాగా మెలుగుతూ ఎవరు కూడా ఏ ఒక్క కేడర్ నీ అవమానించేలా, కించపరిచేలా వ్యాఖ్యలు చేయకుండా, గౌరవంగా అవగాహనతో పనిచేస్తూ వ్యవస్తను బలోపేతం చేయాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తెలియజేయడం జరిగింది.

## నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

తుగ్గలి:ఉదయం న్యూస్:




మండల కేంద్రమైన తుగ్గలిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం రోజున 1998-2003 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విద్యను బోధించిన గురువులను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు పూర్వపు విద్యార్థులు తెలియజేశారు. అదేవిధంగా ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి చిన్ననాటి మిత్రులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా హాజరవుతారని పూర్వపు విద్యార్థులు తెలియజేశారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని, కార్యక్రమానికి చిన్ననాటి మిత్రులందరికీ హాజరై ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 1998-2003 బ్యాచ్ పదవ తరగతి పూర్వపు విద్యార్థులు తెలియజేశారు.

## ఆధార్ ప్రత్యేక శిబిరాలు.


ఉదయం న్యూస్ శిరివెళ్ల




ఏపీలో ఆరేళ్లలోపు పిల్లలున్న తల్లిదండ్రులకు. ఈ నెల 5 నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు. పి ఎఎ పి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈనెల 5 నుంచి 8 వరకు.. 12 నుంచి 15 వరకు రెండు దశల్లో ఈ ఆధార్ ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలో 0-6 ఏళ్లలోపు చిన్నారుల కోసం ప్రత్యేకం ఈ ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆ ఆధార్ నమోదు కోసం తల్లిదండ్రులు చిన్నారుల జనన ధ్రువీకరణ (బర్త్ సర్టిఫికేట్) ఒరిజినల్ పత్రాలను ప్రత్యేక శిబిరాల్లో చూపించి ఆధార్ నమోదు చేయించాలని సూచించారు అధికారులు. రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే 1,07,358 మంది చిన్నారులు జనన ధ్రువీకరణ పత్రం పొందినా సరే.. ఇంకా ఆధార్ నమోదు చేయించుకోలేదని తెలిపారు. ఒకవేళ ఇప్పటికే ఆధార్ నమోదు చేయించుకొంటే.. ఇదే విషయాన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో తెలియజేసి ఈ మేరకు రికార్డుల్లో నమోదు చేయించుకోవాలని అధికారులు సూచించారు. ఆధార్ నమోదు చేయించుకోని వారు ఈ ప్రత్యేక శిబిరాల్లో నమోదు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. తల్లిదండ్రులం ఐక్యత ను చాటుదాం.. పిల్లల కు ఉన్నత విద్య అందిద్దాం..

## తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

కౌతాళం ఉదయం న్యూస్::



కర్నూలు జిల్లా ఆదోని, కౌతాళం ,కోసిగి ,హొలగుంద , ఎమ్మిగనూరు ప్రాంతాల్లో అకాల వర్షాలు ,వడగండ్ల వాన వల్ల వరి వేసిన రైతులు పూర్తిగా నష్టపోయినారని వారిని ఆదుకోవాలని రైతు సంఘం గా ఆదోని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ ఏప్రిల్ ఆఖరిలో ,మే మొదటి నెలలో అకాల వర్షాల వల్ల వడగండ్ల వాన వల్ల పంట మీద ఉన్న వరి ధాన్యం వడగండ్ల వాన వల్ల వరి నేలపాలైనది అని వారన్నారు. ఎకరాకి 35 నుంచి 40 బస్తాలు అయ్యే పంట వడగండ్ల వల్ల 15 నుంచి 20 బస్తాలు వరి ధాన్యం మిగిలాయి అని వాపోయారు. 10 ,15 బస్తాలు వరి నేలపాలు అయ్యాయి. ఈ ధాన్యాన్ని వ్యాపారస్తులు 1400 నుంచి 1600 రూపాయలకు మించి కొనడం లేదు . ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధర 2100 రూపాయలు ఎక్కడ కూడా అమలు చేయడం లేదు. అందుకు ప్రభుత్వమే తడిసిన వరి ధాన్యాన్ని మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేసి, నష్టపోయిన రైతులకు న
ష్ట పరిహారం ఇవ్వాలని రైతు సంఘం గా డిమాండ్ చేస్తున్నాం.

# మర్రి కామయ్య స్ఫూర్తితో ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్

### మర్రి కామయ్య వర్ధంతి నివాళి అర్పించిన ఆదివాసీ గిరిజన సంఘం

(అరకులోయ ఉదయం న్యూస్)



స్వాతంత్ర్య సమరయోధుడు ఆదివాసీ ఉద్యమకారుడు మర్రి కామయ్య వర్ధంతి సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అరకులోయ లో ఆయన విగ్రహాన్ని పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు

అరకులోయ మండల ఎంపీడీఓ లోవరాజు మాట్లాతూ స్వాతంత్ర సమరయోధుడు ఆదివాసి ముద్దుబిడ్డ మర్రి కామయ్య నివాళి అర్పించడం గర్వంగా ఉందని అన్నారు.

ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు ఆదివాసి పోరాటయోధుడు మర్రి కామయ్య 1930 - 40 కాలంలో అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో స్వతంత్ర పోరాటంలో పాల్గొని వెనుకబడిన ఆదివాసులకు చైతన్యపరిచి స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని ఆదివాసి ప్రాంతంలో సర్వహక్కులు ఆదివాసులకే ఉండాలని ఆదివాసి ప్రాంతంలో స్వతంత్రానంతరం సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఆదివాసుల అభ్యున్నతికి కృషి చేశారని మర్రి కామయ్య స్ఫూర్తితో ఆదివాసి హక్కులు

చట్టాలు రక్షణకై పోరాటాలు ఉదృతం చేస్తామని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ లో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసి ప్రాంతంలో నోటిఫై చేసిన ఉపాధ్యాయ పోస్టులు మెగా డీఎస్సీ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసులకు 100% రిజర్వేషన్ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు డిమాండ్ చేసారు

మరి కామయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు సుంగరమెట్ట

సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు, ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు కిలో జగన్నాథం పాంగి రామన్న కొర్రా మగ్గన్న కిన్నంగి రామారావు కేశవ్ బాలకృష్ణ సీఐటీయూ మండల కార్యదర్శి జన్ని భగత్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మాయమై పోతున్న కుటుంబ విలువలు

ఉదయం న్యూస్ వనపర్తి



. డాక్టర్ మాచర్ల మధుసూదన్ గౌడ్. భారతదేశం సంస్కృతి కి సాంప్రదాయాలకు పుట్టినిల్లు . ఈ దేశంలో అన్ని మతాల వారు అన్ని జాతుల వారు కలిసి మెలిసి జీవిస్తుంటారు. ఎవరి ఆచారాలు ఎవరి మతాలు ఎవరి భాషలు వారివి అయిన ఒకరినొకరు గౌరవించుకోవడం పూర్వీకుల నుండి నేర్చుకున్నాము. ఒకరి అభిప్రాయాలను మరోకరు గౌరవించడం, అన్ని మతాల వారు, అన్ని జాతుల వారు కలిసి మెలిసి జీవితాలను గడిపేవారు. బారతదేశానికిగ్రామాలు పట్టుకొమ్మలు. పూర్వాకాలంలో గ్రామాల్లో ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, విలువలు , పాటించేవారు. వారు వాటిని ప్రాణప్రదంగా భావించేవారు. కుటుంబ యజమాని తండ్రి ఆతరువాత తల్లి ఆ కుటుంబం సభ్యులంతా ఆయన చెప్పిన విధంగా నడుచుకునే వారు. ఆయన అందరి బాగోగులు చూసుకుంటూ ఎవరికి ఏం చేయాలి ఎవరికి ఏ అవసరం ఉంది అనేది గుర్తించి వారికి అది సమకూర్చే వారు. ఆవిధంగా ఆ కుటుంబం సభ్యులందరు ఆయన చెప్పినట్లుగా నడుచుకునే వారు ఇష్టం ఉన్న లేకున్నా. ఆరోజుల్లో పిల్లలను ఎక్కువ మందిని కన్నేవారు. పిల్లలను ఆస్తిగా భావించేవారు. ఎంతమంది ఆ కుటుంబంలో ఉన్న యజమాని చెప్పినట్లుగా వినేవారు. తోటి వారిని గౌరవంగా పిలుచుకునే వారు. ఆనాడు గ్రామాల్లో వ్యవసాయంపై ఎక్కువ మంది ఆధారపడి జీవించేవారు. చదువుకున్న వారి సంఖ్య తక్కువ. అయిన మనుషులను పలకరింపుతో ఓ ఆప్యాయత అనురాగాలు ఉండేవి. కాలక్రమేణ మనిషి అభివృద్ధి పేరిట టెక్నాలజీ పేరిట మనిషి జీవితం యాంత్రికమైన ది ఆహార ను అలవాట్లు, వ్యవహారం శైలిలో ఎన్నో మార్పులు వచ్చాయి. తండ్రిని%ఎ%తల్లిని గౌరవించడం లేదు. ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు గాలికి వదిలేశారు. సంపాదనలు ఎక్కువై ఎవరి వారే గొప్పగా బావించుకుని ఎదుటివారిని చులకనగా చూడటం ఇతరులను సమానంగా గౌరవించలేకపోవడం. స్మార్ట్ పోన్ ప్రభావంతో ప్రపంచం అరచేతిలో ఒదిగిపోయింది. ఎవరికి నచ్చినట్లుగా వారే ప్రవర్తించడం. జల్సాకు అలవాటుపడి చేతిలో డబ్బులు లేక మనుషులు దారి తప్పి ప్రవర్తించడం. ప్యాషన్, టెక్నాలజీ పేరిట పబ్బులు, రెస్టారెంట్లు తిరుగుతు కుటుంబ గౌరవాలు దిగజారిపోతున్నాయి చదువు ఉద్యోగం పేరట ఒకరికి ఒకరు తోడుగా నిలువలేక గౌరవిఃచుకోలేక అడ్డదారిలో నడుస్తు మనిషిగా విలువలు పాటించకుండా ప్రవర్తిస్తున్నారు. చెడు ప్రవర్తన వల్ల అందరిని దూరం చేసుకుంటూ వింత ఆలోచనలతో చెడు అలవాట్లు చెడు స్నేహాల వల్ల . చెడు మనుషుల వల్ల కుటుంబ విలువలు రోడ్డున పడేస్తున్నారు. ఈవిధంగా సమాజంలో కుటుంబ విలువలు రోడ్డున పడేస్తున్నారు. ఈవిధంగా సమాజంలో జరుగుతున్న కారణంగా కుటుంబం విలువలు కాపాడుకోవాలని సమాజం చైతన్యం చేయుటకై నా ఈ చిన్ని ప్రయత్నం మిత్రులారా.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణలోని అసంగతాలను తొలగించాలి"- ఏపీటీఎఫ్ ధర్నా మరియు మెమొరడం సమర్పణ.

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్



ఎమ్మిగనూరు పట్టణంలో విద్యా వినాశకర జీవో 117 కు అమెండ్మెంట్స్ గా తీసుకొస్తున్న విధానాలు విద్యారంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయని వాటిని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఎమ్మిగనూరు పాత తాలూకా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అర్బన్ శాఖ అధ్యక్షులు శ్రీనివాసులు గారి అధ్యక్షతన ధర్నా చేయడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి నాటూరు రవికుమార్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ గారు మూడు, నాలుగు, ఐదు తరగతుల విలీనాన్ని నిలిపివేసి పాఠశాలలను పూర్వ స్థితిలో కొనసాగిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా ఫౌండేషన్ పాఠశాలల పేరుతో కొన్ని పాఠశాలలను 1,2 తరగతులకే పరిమితం చేయడం ద్వారా ప్రాథమిక విద్యను నిర్వీర్యం అవుతున్నదని అలాగే బేసిక్ ప్రైమరీ స్కూల్స్ లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని 1: 30గా తీసుకోవడం ద్వారా ఉపాధ్యాయులను మిగులుగా చూపనున్నారని, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు పి ఎస్ హెచ్ఎం పోస్టును మంజూరు చేయాల్సిన చోట ఉన్నత పాఠశాలలో మిగులు సబ్జెక్టు టీచర్లను సర్దుబాటు చేస్తామనడం, సబ్జెక్ట్ టీచర్లను కేటాయించాల్సిన ప్రాథమికోన్నత పాఠశాలకు మిగులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను ఇస్తామనడం వంటి అసంబద్ధాలు ఎన్నో చోటు చేసుకుంటున్నాయని ఇప్పటికే జీవో 117 కారణంగా గడచిన విద్యా సంవత్సరం 11 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వలసబాట పట్టారని ఈ అసంబద్ధాలు కూడా అమలు అయితే గనుక ఈ వలసలు మరింత ఎక్కువై ప్రభుత్వ పాఠశాలలు మనగడే ప్రశ్నార్థకమవుతుందని తక్షణమే ఈ విధానాలకు స్వస్తి పలికి ప్రతి గ్రామంలో ఒకటి నుంచి ఐదు తరగతులతో కూడిన ప్రాథమిక పాఠశాల వ్యవస్థ అలాగే 6 నుంచి 10వ తరగతి లేదా 12 వ తరగతి తో కూడిన ఉన్నత పాఠశాల విధానాన్నీ పునవ్యవస్థీకరించాలని డిమాండ్ చేశారు. జోన్ కన్వీనర్ పాపన్న మాట్లాడుతూ 12వ వేతన సవరణ కమిషన్ ను ఏర్పాటు చేసి 30% ఐ ఆర్ ను ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న మూడు డి ఏ లను, బకాయి పడ్డ సరెండర్ లీవ్లను, పిఆర్సి అరియర్స్ ను చెల్లించాలని కోరారు.

జిల్లా ఉపాధ్యక్షులు కాసింజి మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డిఎస్సి వారికి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవో వన్ వన్ సెవెన్ కు వ్యతిరేకంగా నాడు వందరోజుల ఉద్యమం ఏపీటీఎఫ్ చేసినదని నేడు కూడా ఉద్యమ బాట పట్టిన తొట్ట తొలి సంఘం ఏపీటీఎఫ్ అని మా ఈ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో 9వ తేదీన జిల్లా కేంద్రంలోనూ 14వ తేదీన విజయవాడ కేంద్రంలోనూ రాష్ట్రస్థాయి ధర్నాలు చేపడతామని తెలియజేశారు. అనంతరం మండల తాసిల్దార్ శేషఫణి గారికి మెమోరాండం సమర్పించడం జరిగినది.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ పరశురాం, జిల్లా కార్యదర్శి రంగనాథ్, వీరేష్, జిల్లా ఆడిట్ కన్వీనర్ రాఘవేంద్ర సభ్యులు హేమంత్ కుమార్ ఎమ్మిగనూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి కే శ్రీనివాసులు, హెచ్ఆర్ రాఘవరెడ్డి, మాదిగుండు నాగరాజు, పెద్దకడబూరు మండల ప్రధాన కార్యదర్శి జట్టప్ప, ఆస్పరి అధ్యక్షులు లక్ష్మన్న, సీనియర్లు రామన్న, మునిస్వామి, ప్రతాప్ సిన్హా , ఎంఎన్ మల్లికార్జున, కనికే నాగరాజు, నాగభూషణం, వీర నాగేంద్ర, ఆబిలి వెంకటేష్, ముచ్చిగిరి వీరేశ, రాజశేఖర్, పిబి నారాయణ, వీర శేఖర్, బియన్ ప్రవీణ్, ఎం ప్రవీణ్, కామర్తి శ్రీనివాసులు, బుట్టా శ్రీనివాసులు, బసవరాజు, లతీఫ్, చాంద్ భాషా, సీజీ ఈరన్న, చిలకలదోన ఈరన్న, శివ, నిఖిల్, గోవిందు, కె ఆర్ వెంకటేశ్వర్లు, నారాయణపురం శ్రీనివాసులు, మేటి నరసప్ప, మధు గోపీనాథ్, కిరణ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ' అరకులోయ "ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



(అరకులోయ ఉదయం న్యూస్)

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీ.డబ్ల్యూ.జేఎఫ్)
అల్లూరి జిల్లా అధ్యక్షులు పిడి చక్రవర్తి, జిల్లా ఉపాధ్యక్షులు మద్ది వెంకటరమణ( వెంకీ), జిల్లా కార్యదర్శి షేక్ రహీం తుల్లా, ట్రెజరీ సునీల్ కుమార్ సమక్షంలో అరకులోయ మండల నూతన కార్యవర్గం మండల కేంద్రంలోని బోసుబెడ్డ స్ప్రింగ్ రిసార్ట్స్ లో ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశం ఏర్పాటు చేసి, నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో అరకులోయ మండలం యూనియన్ అధ్యక్షులు భీమిడి త్రినాథ్, ఉపాధ్యక్షులు కిల్లో శామ్యూల్, ప్రధాన
కార్యదర్శి కె సింహాచలం, డేవిడ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు పిడి చక్రవర్తి మాట్లాడుతూ. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడాలని ఆయన కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. నూతన మండల అధ్యక్షులు బిమిడి త్రినాధ్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో యూనియన్ బలోపేతం కొరకు నా వంతు కృషి చేస్తానని నూతన కార్యవర్గ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి హెచ్ బి.రాము నాయుడు, ట్రెజరీ కోర్ర సింహాద్రి, సహాయ ట్రెజరర్ ఎస్ సన్యాసి, కమిటీ సభ్యులు ఎం రాంప్రసాద్ బి భీమన్న జన్ని రాంబాబు, సాకేరి రాంబాబు, ఎస్ సంజీవ్, పి కోగేశ్వరరావు, బుజ్జిబాబు, పి మోహన్, బోస్, నీలకంఠం, పాల్గొన్నారు.

## రీసర్వే భూ మార్పులతో బ్యాంకు లో ఇబ్బందులకు గురవుతున్న రైతులు




తుగ్గలి:ఉదయం న్యూస్:

ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేలో జరిగిన మార్పుల వలన బ్యాంకుల నందు క్రాప్ రెన్యువల్ సమయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తుగ్గలి మండల కమిటీ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్యలను పరిష్కరించాలని రైతులతో పాటుగా వారు తుగ్గలి తహసిల్దార్ రమాదేవి కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఫ్రీ సర్వేలో జరిగిన మార్పుల వలన ఆన్లైన్ నందు 1బీ మంజూరు కాకా రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 1బీలపై రెవెన్యూ అధికారులు సంతకాలు చేయించుకొని వెళ్లిన బ్యాంక్ అధికారులు అనుమతించడం లేదని వారు తహసిల్దార్ కు వివరించారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రైతులకు సంబంధించిన బ్యాంకు సమస్యలను పరిష్కరించాలని వారు తహసిల్దార్ రమాదేవి కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీరాములు, బలరాముడు, వెంకటేష్ నాయక్, రాజేష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# జగన్ అడ్డాలో పసుపు పండుగ

**కడప:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు ఈసారి కడపలో జరగనుంది. మే 27 నుంచి మూడు రోజుల పాటు జగన్ అడ్డాలో పసుపు పండుగను నిర్వహించడానికి టీడీపీ సిద్ధమైంది. కడప సమీపంలోని సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలో వేదిక ఏర్పాటుకు స్థలాలను ఎంపిక చేశారు. మహానాడులో నారా లోకేష్‌కు పార్టీలో మరింత కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. సాంప్రదాయ వంటకాలతో విందు భోజనాలు ఏర్పాటు చేయనున్నారు.

తెలుగుదేశం పార్టీ ప్రతీ ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడుపై దృష్టి సారించింది. నిన్నటి వరకు అమరావతి పునర్నిర్మాణ సభ పనులతో బిజీగా ఉన్న టీడీపీ నాయకత్వం అది విజయవంతంగా ముగియడంతో.. ఇప్పుడు పార్టీకి సంబంధించిన పెద్ద పండుగ మహానాడుపై దృష్టి సారించింది. ఈ క్రమంలో తాజాగా మహానాడు నిర్వహణకు ప్లేస్ ఫిక్స్ చేసింది. దీని ప్రకారం జగన్ అడ్డా కడపలో ఈ సారి పసుపు పండుగ జరగనుంది.

ఇక ఈనెల 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు మహానాడును నిర్వహించనున్నారు. ఇప్పటికే సంబంధిత జిల్లా నేతలు మహానాడు ఏర్పాట్లు షురూ చేశారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడు సభకు ఇరు రాష్ట్రాల నుంచి టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. వారందరికి అన్నీ సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేసేందుకు టీడీపీ నేతలు రెడీ అవుతున్నారు. ఈ ఏడాది మహానాడును మే నెల 27 నుంచి మూడు రోజులపాటు.. కడప జిల్లా కేంద్రంలో నిర్వహించాలని తెలుగుదేశం అధిష్ఠానం నిర్ణయించింది. ఈ క్రమంలోపార్టీ ఎమ్మెల్సీలు బీద రవిచంద్రా, దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణరాజు కడపకు వెళ్లి.. సభా వేదిక నిర్మాణం కోసం పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కడప సమీపంలోని సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలోని భూములను పార్టీ అధిష్ఠానం అనుమతితో.. మహానాడు కోసం ఎంపిక చేశారు.

అంతేకాక మహానాడు ప్రాంగణం, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్‌కుకూడా స్థలాలను ఎంపిక చేశారు. ఈ స్థలం కడపను తిరుపతి, చిత్తూరు, అనంతపురం, హైదరాబాద్ మార్గాలతో కలిపేదిగా ఉందని నేతలు చెబుతున్నారు. స్థలాల ఎంపికకు సంబంధించి సభ తర్వాత కానీ.. ముందు కానీ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకునేలా.. భూముల యాజమానుల నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకున్నారు.

మహానాడు 2025 పనులకు సంబంధించి ఈ నెల 7న భూమిపూజ నిర్వహించి, శరవేగంగా పనులు పూర్తి చేయాలని నేతలు నిర్ణయించారు. అలానే మహానాడు కార్యక్రమం సందర్భంగా నారా లోకేష్‌కు పార్టీలో మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది అంటున్నారు.

# శ్రీవారి ఆలయం ముందు మీకిది తగునా..

**తిరుమల:** శ్రీవారి దర్శనం కోసం కూడా గంటల తరబడి సమయం పడుతోంది. అయితే శ్రీవారి దర్శనం కోసం ఎన్నిగంటలు పట్టినా.. ఓపికగా ఉంటూ స్వామి వారిని దర్శించుకుని.. ఆ వేంకటేశ్వరుడి క్షణకాల దర్శనంతో ఆ బాధనంతా మర్చిపోతుంటారు భక్తులు. దర్శనం తర్వాత కొంతమంది కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటే.. మరికొంతమంది తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళాలు అందిస్తు స్వామివారి కృపకు పాత్రులవుతూ ఉంటారు. కానీ శనివారం సాయంత్రం తిరుమల శ్రీవారి ఆలయం వద్ద ఊహించని ఘటన జరిగింది. శ్రీవారి ఆలయం ముందు.. క్యూలైన్‌లో ఉన్న భక్తుల మధ్య గొడవ చోటుచేసుకుంది. పరిస్థితి ఒకరిపై ఒకరు చేయి చేసుకునే వరకూ వెళ్లింది. అక్కడే ఉన్న టీటీడీ విజిలెన్స్, పోలీస్ సిబ్బంది వారిని వారించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ గొడవ జరగటంతో విజిలెన్స్ అధికారులు భక్తులను క్యూలైన్ నుంచి పక్కకు తీసుకెళ్లారు.

అయితే శ్రీవారి భక్తుల మధ్య గొడవకు తోసివేయడమే కారణమని తెలిసింది. క్యూలైన్‌లో చిన్న పిల్లలతో వస్తున్న మహిళలను కొంతమంది తోసినట్లు తెలిసింది, దీంతో భక్తుల మధ్య మాటామాటా పెరిగి.. అది కాస్తా కొట్టుకునే వరకూ వెళ్లినట్లు సమాచారం. శ్రీవారి ఆలయ పేష్కార్ రామకృష్ణ అక్కడకు చేరుకుని వారిని వారించే ప్రయత్నం చేశారు. అలాగే విజిలెన్స్, పోలీస్ సిబ్బంది కూడా ఆపేందుకు యత్నించారు. వినకపోవటంతో చివరకు విజిలెన్స్ సిబ్బంది భక్తులను అక్కడి నుంచి పక్కకు తీసుకెళ్లారు. అయితే వేసవి రద్దీ నేపథ్యంలో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగిందని.. దీంతో తిరుమల శ్రీవారి దర్శనం సమయం కూడా పెరిగిందని అధికారులు చెప్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులు కాస్త సంయమనంతో వ్యవహరించాలని.. ఓపికగా ఆ వేంకటేశ్వరుడి దర్శనం చేసుకోవాలని సూచిస్తున్నారు.

### తిరుమల హుండీకి రికార్డు ఆదాయం...

మరోవైపు వీకెండ్ కావటం, వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలకు భక్తుల రద్దీ పెరిగింది. శనివారం 84,113 మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. 33,868 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కానుకల ద్వారా తిరుమల శ్రీవారి హుండీకి శనివారం రికార్డు స్థాయిలో రూ.4.12 కోట్ల ఆదాయం వచ్చింది. మరోవైపు భక్తుల రద్దీ కారణంగా 31 కంపార్టుమెంట్లలో భక్తులు దర్శనం కోసం వేచిచూస్తున్నట్లు టీటీడీ తెలిపింది. తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి సుమారుగా 15 గంటల సమయం పడుతున్నట్లు తెలిపింది.

# టీటీడీకి బెంగళూరు భక్తుడి భారీ విరాళం..

**తిరుమల:** టీటీడీకి మరో భారీ విరాళం అందింది. బెంగళూరుకు చందిన సుయుగ్ వెంచర్స్ అనే సంస్థ టీటీడీకి రూ.1.50 కోట్లు విరాళంగా అందించింది. సుయుగ్ వెంచర్స్ ఛైర్మన్ యతీష్ సూరినేని ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు ఈ విరాళం అందించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడును కలిసి ఆయన చేతికి ఈ విరాళం అందించారు. మరోవైపు తిరుపతిలోని కోదండరామాలయంలో శనివారం పుష్పయాగం ఘనంగా జరిగింది. మూడు టన్నుల పూవులతో స్వామివారికి అత్యంత వైభవంగా పుష్పయాగం నిర్వహించారు.

తిరుమల శ్రీవారికి మరో భారీ విరాళం అందింది. బెంగళూరుకు చెందిన సంస్థ టీటీడీకి కోటీ 50 లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించింది. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు బెంగళూరుకు చెందిన సుయుగ్ వెంచర్స్ ఎల్ఎల్‌పీ అనే సంస్థ రూ.1.50 కోట్లు విరాళంగా అందించింది. సుయుగ్ వెంచర్స్ ఎల్ఎల్‌పీ కంపెనీ ఛైర్మన్ యతీష్ సూరినేని.. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడును ఆదివారం కలిసి విరాళం తాలూకు చెక్కును ఆయన చేతికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అభినందించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తులు హుండీల ద్వారా శ్రీవారికి తమ కానుకలు సమర్పించుకుంటూ ఉంటారు. మరికొంతమంది భక్తులు టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు అందిస్తూ శ్రీవారి కృపకు పాత్రులవుతూ ఉంటారు. ఈ క్రమంలోనే టీటీడీ ట్రస్టులకు భారీగా విరాళాలు అందుతూ ఉంటాయి.

శ్రీవారి ఆలయ నిర్మాణ ట్రస్ట్, ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్, ప్రాణదాన ట్రస్టు ఇలా అనేక ట్రస్టుల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యాలతో పాటుగా, సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేపడుతోంది. దీంతో తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఏడుకొండలకు వచ్చే వీఐపీలు, పారిశ్రామికవేత్తలు టీటీడీ ట్రస్టులకు విరాళం అందించి సామాజిక సేవా కార్యక్రమాల్లో తాము కూడా భాగమవుతుంటారు. ఇక దాతల నుంచి వచ్చే విరాళాలను తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి, టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఆలయాల నిర్వహణకు అధికారులు ఉపయోగిస్తూ ఉంటారు.





మరోవైపు తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో శనివారం పుష్పయాగాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి స్నపన తిరుమంజనం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అర్చకుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల మధ్య పుష్పయాగం అత్యంత వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరుపూలు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజాపూలు, తామర, కలువ, మొగలిరేకులు వంటి 12 రకాల పూలతో పాటు, ఆరు రకాల ఆకులను కలిపి పుష్పయాగం నిర్వహించారు. పుష్పయాగంలో మొత్తం 3 టన్నుల పూలను ఉపయోగించారు.

ఈ మూడు టన్నుల పూలను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దాతలు అందజేశారు. శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని పుష్పయాగం చేపట్టడం ఆనవాయితీ.

టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు బెంగళూరుకు చెందిన సుయుగ్ వెంచర్స్ ఎల్ఎల్‌పీ అనే సంస్థ రూ.1.50 కోట్లు విరాళంగా అందించింది. సుయుగ్ వెంచర్స్ ఎల్ఎల్‌పీ కంపెనీ ఛైర్మన్ యతీష్ సూరినేని.. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడును ఆదివారం కలిసి విరాళం తాలూకు చెక్కును ఆయన చేతికి అందజేశారు. ఈ సందర్భంగా దాతను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అభినందించారు.

# లేడీస్ హాస్టల్‌లో సీక్రెట్ కెమరాలు..



**ఆంధ్రప్రదేశ్:** గుంటూరులో ఒక లేడీస్ హాస్టల్‌లో సీక్రెట్ కెమెరాలు కలకలం రేపాయి. బ్రాడీపేటలోని శ్రీనివాసన్ హాస్టల్‌లో బాత్రూమ్ ముందు కెమెరాలు పెట్టి వీడియోలు తీస్తున్నారని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. గతంలో కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో, సంగారెడ్డిలోని గర్ల్స్ హాస్టల్‌లో ఇలాంటి ఘటనలు వెలుగులోకి వచ్చాయి.

మహిళల భద్రతకు సంబంధించి సురక్షితమైన ప్రాంతం అంటూ ఏది లేకుండా పోతుంది. ఇంటా.. బయట ఆడవారికి వేధింపులు తప్పడం లేదు. ఇక విద్య, ఉద్యోగం నిమిత్తం హాస్టల్స్‌లో ఉండే వారి పరిస్థితి భయంకరంగా తయారయ్యింది. హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యం, తోటి వారి స్వార్థం కారణంగా లేడీస్ హాస్టల్‌లో సీక్రెట్ కెమరాలు, రహస్యంగా ఫొటోలు, వీడియోలు చిత్రీ కరిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఏపీలో దారుణం చోటు చేసకుంది. లేడీస్ హాస్టల్‌లో సీక్రెట్ కెమరాల వ్యవహారం కలకలం రేపుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో లేడీస్ హాస్టల్‌లో సీక్రెట్ కెమెరాలు కలకలం రేపాయి. గుంటూరు బ్రాడీపేటలోని శ్రీనివాసన్ లేడీస్ హాస్టల్‌లో బాత్రూం ముందు కెమెరాలు పెట్టి వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ పలువురు విద్యార్థునులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. అర్ధరాత్రి సమయంలో అసభ్యకరంగా ఫోన్‌లు మాట్లాడటం.. అబ్బాయిల్ని తీసుకొని వచ్చి లేడీస్ హాస్టల్లో ఉంచడం వంటి దారుణాలకు పాల్పడుతున్నారంటూ హాస్టల్ విద్యార్థినిలు పోలీసులకు తెలిపారు. స్టూడెంట్స్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పోయిన సంవత్సరం.. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు లోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాల వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాలను కుదేపిసిన సంగతి తెలిసిందే. ఇంజనీరింగ్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్రూమ్‌లో హిడెన్ కెమెరా బయటపడింది. దాంతో విద్యార్థినులు హాస్టల్ ప్రాంగణంలో అర్ధరాత్రి ఆందోళన చేపట్టారు. ఈ కెమెరా ద్వారా చిత్రీకరించిర వీడియోలను బయట అమ్ముతు న్నాడంటూ బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థిపై దాడికి యత్నించారు విద్యార్థినులు.

ఇక ఈ సంవత్సరం మార్చి నెలలో తెలంగాణలో కూడా ఈ తరహా దారుణం ఒకటి వెలుగులోకి వచ్చింది. సంగారెడ్డి జిల్లాలోని ఓ గర్ల్స్ హాస్టల్‌లో స్పై కెమెరా వెలుగు చూడటం సంచలనంగా మారింది. హాస్టల్‌లో ఉండే విద్యార్థినిలు స్పై కెమెరాను గుర్తించి.. అమీన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన హాస్టల్ నిర్వాహకుడిని అరెస్ట్ చేశారు. ఇలా తరచుగా ఏదో ఒక చోట ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తుండటంతో.. ఆడపిల్లలను బయటకు పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

# తెల్లరేషన్ కార్డు ఉంటే చాలు.. 50 శాతం రాయితీ..



రైతులు, పశువుల పెంపకందారులకు ఉపయోగప డేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి కాలంలో పశుగ్రాసం దొరక్క పశువుల పెంపకందారులు ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారికి ఊరట కలిగిస్తు 50 శాతం రాయితీపై రైతులకు పశువుల దాణా పంపిణీ చేయాలని ఏపీ పశు సంవర్ధక శాఖ నిర్ణయించింది. 50 కేజీల బస్తాను రూ.1100లకు కొనుగోలు చేసి రైతులకు రూ.555లకు అందించాలని నిర్ణయించింది. తెల్ల రేషన్ కార్డు కలిగిన రైతులు, పశువుల పెంపకందారులు ఇందుకు అర్హులు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం లోని పశువుల పెంపకం దారులకు ఏపీ ప్రభుత్వం ఊరట నిచ్చే నిర్ణయం తీసుకుంది. ఎండాకాలం కావటంతో పశువులకు పచ్చగడ్డి దొరకటం కష్టం. దీంతో పశువులకు సరైన పోషణ లేక పాల దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పశువుల పెంపకందారులకు ఉపయోగపడేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు 50 శాతం రాయితీపై దాణా అందించాలని నిర్ణయించింది.

> రైతులకు పశువుల దాణా పంపిణీ చేయాలని ఏపీ పశుసంవర్ధక శాఖ నిర్ణయించింది. 50 కేజీల బస్తాను రూ.1100లకు కొనుగోలు చేసి రైతులకు రూ.555లకు అందించాలని నిర్ణయించింది. తెల్ల రేషన్ కార్డు కలిగిన రైతులు, పశువుల పెంపకందారులు ఇందుకు అర్హులు.

20 శాతం ప్రోటీన్ కలిగిన బలవర్ధకమైన దాణాను 50 శాతం రాయితీపై రైతులకు అందించాలని ఏపీ పశుసంవర్ధక నిర్ణయం తీసుకుంది. 50 కేజీల దాణా బస్తాను రూ. 1100 చొప్పున కొని రైతులకు రూ.555 లకే అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాయితీ కల్పించడం ద్వారా ఆర్థికంగా ప్రభుత్వం మీద భారం పడినప్పటికీ వేసవి కాలంలో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు, పాల దిగుబడి తగ్గకుండా చూసుకునేందుకు ఈ నిర్ణయం ఉపయోగ పడుతుందని అధికారులు చెప్తున్నారు.

### ఏపీ యువతకు గుడ్ న్యూస్..

మరోవైపు ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా 21 లక్షల మంది పశువుల పెంపకందారులకు లబ్ధి కలగనుంది. వ్యవసాయం చేసే రైతులు సేద్యంతోపాటు వ్యవసాయానికి అనుబంధంగా పాడి పశవుల పెంపకం, కోళ్ల పెంపకం వంటి పనులు చేపడుతూ ఉంటారు. అయితే ఎండాకాలం కావటంతో పశుగ్రాసం దొరక్క ఇబ్బందులు పడతారనే ఉద్దేశంతో వారికి ఉపయోగ పడేలా 50 శాతం రాయితీతో రైతులకు పశువుల దాణా అందించాలని ఏపీ పశుసంవర్ధక శాఖ నిర్ణయించింది. ఈ పశువుల దాణాను కిలో రూ.22.11 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. రైతు సేవాకేంద్రాలు, పశు వైద్యశాలల ద్వారా రూ.11.10కు అందించనున్నారు.

### రాయితీ పొందేందుకు అర్హతలు

50 శాతం రాయితీతో పశువుల దాణా పొందేందుకు తెల్ల రేషన్ కార్డు కలిగినవారు అర్హులు. ఒక్కో కుటుంబానికి 2 పెద్ద పశువులు, ఒక దూడకు కలిపి గరిష్టంగా 90 రోజులకు పశువుల దాణాను అందిస్తారు. విడతల వారీగా 450 కిలోల పశువుల దాణాను సబ్సిడీ మీద అందజేస్తారు. ఇక ఇందుకోసం ఏపీ ప్రభుత్వం రూ.69 కోట్లు ఖర్చు చేయనుంది. మొత్తం 31,067 టన్నుల పశువుల దాణాను ఏపీ పశు సంవర్ధక శాఖ పంపిణీ చేయనుంది. అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులు కోరుతున్నారు. వేసవి కాలంలో పశువుల పోషణకు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని.. పాల దిగుబడి దక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం శుభవార్త..



**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.. సాంకేతికతను అందిపుచ్చుకు ంటూ.. ప్రజా పాలన అందిస్తోంది. దీని ద్వారా వందల ప్రభుత్వ సర్వీసులు ప్రజల అర చేతుల్లోకి వచ్చి చేరాయి. దాంతో ప్రజలు ఇంట్లో నుంచే ప్రభుత్వ సర్వీసులు సులభంగా పొందవచ్చు. తాజాగా ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు శుభవార్త చెప్పింది. వారు ఇకపై ఇంటి వద్ద నుంచే డ్వాక్రా రుణాలు, పొదుపు చెల్లించిలే.. వారి కోసం ఓ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

### డ్వాక్రా మహిళల కోసం యాప్..

డ్వాక్రా రుణ వాయిదాల చెల్లింపు కోసం మహిళలు ప్రతీ నెల బ్యాంకులకు వెళ్తుంటారు. అక్కడకు వెళ్లి గంటల తరబడి క్యూలైన్లో నిలబడి అవస్థలు పడుతుంటారు. ఈక్రమంలో ఏపీ ప్రభుత్వం.. ఈ సమస్యలను అధిగమించేందుకు, స్వయం సహాయక సంఘాల రుణ చెల్లింపు సులభం చేసేలా.. వారి కోసం ఓ యాప్ తీసుకొచ్చే ఆలోచనలో ఉంది. ఈ కొత్త మొబైల్ యాప్‌తో స్వయం సహాయక సంఘాల సభ్యులు చాలా సులభంగా, పారదర్శకతతో రుణాల చెల్లింపులను సులభతరం చేసే అవకాశం ఉంది.

డ్వాక్రా రుణాల చెల్లింపు కోసం గ్రూప్ తరపున ప్రతి నెలా ఒకరు డబ్బులు వసూలు చేసి వాటిని బ్యాంకుల్లో జమ చేస్తుంటారు. ఒక వ్యక్తి పని మానుకుని.. రోజంతా దీని కోసమే కేటాయించాల్సి వస్తుంది. అలానే స్త్రీనిధి రుణాలకు సంబంధించి వసూలు చేసిన వాళ్లు బ్యాంకులో నగదు జమ చేయక పోవడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం రుణ చెల్లింపు ప్రక్రియను ఆన్ లైన్ చేయాలని భావించింది. దీనిలో భాగంగా డ్వాక్రా రుణ చెల్లింపు యాప్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

### యాప్ వల్ల లాభాలు..

ఈ యాప్ అందుబాటులోకి వస్తే.. డ్వాక్రా సభ్యులు తమ రుణ వాయిదాల చెల్లింపు కోసం బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంటి నుంచే వాయిదాలు చెల్లించుకోవచ్చు. అంతేకాక యాప్ వినియోగం వల్ల డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించవచ్చు. నగదు బదిలీ మోసాలు తగ్గుతాయి. తక్షణ చెల్లింపుతో సభ్యుల సమయం ఆదా అవుతుంది.

### డ్వాక్రా మహిళలకు భారీగా రుణాలు

డ్వాక్రా మహిళలకు కూటమి సర్కార్ భారీ సంఖ్యలో రుణాలు ఇవ్వడంతో పాటుగా వాటితో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు చర్యలు కూడా తీసుకుంటుంది. వచ్చే ఏడాది మార్చి లోపు 89 లక్షల మంది డ్వాక్రా మహిళలకు రూ.61,964 కోట్ల రుణాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే డ్వాక్రా మహిళలు కోరుకున్న రంగాల్లో వారికి శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళిక సిద్ధం చేసింది. అగ్రికల్చర్, ఫిషరీస్, హార్టికల్చర్, పశుసంపద, సెరీకల్చర్ ఇతర రంగాలకు సంబంధించి ప్రభుత్వం డ్వాక్రా రుణాలు మంజూరు చేయనుంది.

# సీఐ గొప్ప మనసు.. అనాథకు అన్నీతానై అంత్యక్రియులు



యోగి సినిమాలో హీరో ప్రభాస్.. అనాథలు చనిపోతే వారికి అంత్యక్రియులు నిర్వహిస్తుంటాడు. అచ్చం అలాగే నెల్లూరు జిల్లా వెంకటగిరి సీఐ వెంకటరమణ సైతం ఓ అనాథ చనిపోతే తన సొంత ఖర్చులతో అంత్యక్రియులు నిర్వహించారు. ఏ సంబంధం లేదని ఆయన.,అనాథ పాడె మోసి తన గొప్ప మనసును చాటుకున్నారు. సొంత మనుషులు చనిపోతే అంతిమయాత్రను ఎలా చేపడతారో అచ్చం అలాగే... డప్పులు.. మేళతాళలతో పోలీసులు ఆ అనాథకు అంత్యక్రియులు నిర్వహించారు. స్థానిక ఆటోవాలాలు సహకారం అందించినట్టు సీఐ వెంకటరమణ తెలిపారు.

# ప్రతిష్టాత్మక సంస్థ.. శరవేగంగా నిర్మాణం..



**అమరావతి:** రాజధాని అమరావతిలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నిర్మాణం దాదాపుగా పూర్తి కావొచ్చింది. వచ్చే ఏడాది మార్చి నాటికి అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో వేగంగా పనులు చేపడుతున్నారు. అమరావతి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నిర్మాణం పూర్తి కావొచ్చిందని.. ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. రూ.250 కోట్లతో ఈ నిర్మాణ పనులు చేపట్టారు. ఐదు ఎకరాల్లో అమరావతి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నిర్మాణానికి 2017లో శంకుస్థాపన జరగ్గా.. రాష్ట్రంలో అధికారం మారటంతో తుళ్లూరు ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణం కూడా ఆగిపోయింది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి టీడీపీ కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభోత్సవం కూడా జరిగింది. ఈ సందర్భంగా అమరావతిని మూడేళ్లలోగా పూర్తి చేస్తామని.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అమరావతి ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇక ప్రధానమంత్రి కూడా అమరావతి నిర్మాణానికి కేంద్రం నుంచి పూర్తి స్థాయిలో సహకారం ఉంటుందని.. ఏపీ ప్రభుత్వానికి భుజం కాస్తామంటూ భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే అమరావతి నిర్మాణ పనులు మరింత వేగం పుంజుకున్నాయి. మరోవైపు తుళ్లూరులో రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఫోరెన్సిక్ ప్రయోగశాల భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది మార్చిలో ప్రారంభోత్స వానికి అమరావతి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ సిద్ధమవుతోంది.

ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. 2026 మార్చి నాటికి ఫోరెన్సిక్ ల్యాబొరేటరీని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. రూ.250 కోట్ల వ్యయంతో తుళ్లూరులో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మాణం జరుగుతోంది. ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీని నిర్మిస్తున్నారు. నేరస్థుల అన్వేషణ, నేర నిరూపణలో శాస్త్రీయ ఆధారాల విశ్లేషణ కోసం ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ అవసరం.

ఈ నేపథ్యంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ నిర్మించాలని 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా 2017 డిసెంబర్‌లో తుళ్లూరులో శంకుస్థాపన చేశారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అయితే 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో.. అమరావతి పనులు ఆగిపోయాయి. వాటితో పాటే తుళ్లూరు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నిర్మాణం కూడా నిలిచిపోయింది. అయితే 2024లో ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అమరావతి పనులు తిరిగి ప్రారంభమయ్యాయి.

ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నిర్మాణం కూడా జోరందుకుంది. మూడు బ్లాక్‌లలో ల్యాబొరేటరీ నిర్మాణం జరుగుతోంది. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో డీఎన్ఏ, నార్కోటిక్స్, బయోమెట్రిక్స్, సైబర్, ట్రైనింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాలు. బాలిస్టిక్స్, ఫోరెన్సిక్ అకౌంటింగ్‌కు సంబంధించిన ఎక్సలెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

# 'భూ భారతి'పై సందేహాలా..?

తెలంగాణ: ప్రభుత్వం భూముల వ్యవహారాల కోసం ధరణి స్థానంలో 'భూ భారతి' పేరుతో కొత్త పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. అయితే.. ఈ పోర్టల్ మీద చాలా మందికి చాలా సందేహాలు వస్తున్నాయి. అవి ఎవరిని అడగాలో తెలియక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో.. ప్రభుత్వం.. టోల్ ఫ్రీ నెంబర్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా.. భూమి సమస్యల పరిష్కారంతో పాటు, చాలా సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూముల నిర్వహణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను మరింత సులభతరం చేసే లక్ష్యంతో కీలకమైన మార్పులు చేపట్టింది. గతంలో ఉన్న ధరణి పోర్టల్‌ను పూర్తిగా మార్చేస్తూ.. కొత్తగా "భూ భారతి" పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించగా.. ఏప్రిల్ 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఈ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ నూతన పోర్టల్ సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో.. భూ భారతి పోర్టల్ వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రభుత్వం తాజాగా ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. పోర్టల్‌ను వినియోగించే సమయంలో ఎదురయ్యే సమస్యలను లేదా విచారణలను ప్రభుత్వం దృష్టికి నేరుగా తీసుకువెళ్లేందుకు వీలుగా 9140 - 29313999 నెంబర్‌ను ప్రారంభించింది. ఈ టోల్ ఫ్రీ సేవలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది.

# ఇదిగో టోల్ ఫ్రీ నెంబర్..

భూ భారతి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ (ఖాతా మార్పిడి), రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) కరెక్షన్, నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి), అప్పీల్ (సమీక్ష), భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూముల జాబితా, ఈ-చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వంటి ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూపొందించారు.

కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్‌లో వివిధ రకాల భూ సంబంధిత సేవలను రెండు ప్రధాన విభాగాలుగా వర్గీకరించారు. ఇందులో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ (ఖాతా మార్పిడి), రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) కరెక్షన్, నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి), అప్పీల్ (సమీక్ష), భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూముల జాబితా, ఈ-చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వంటి ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూపొందించారు. ఈ సేవలు భూ వివరాలను మరింత సులభంగా పొందేందుకు ఉపకరిస్తాయి. అంతేకాకుండా.. భవిష్యత్తులో "భూమిత్ర" అనే ఒక ప్రత్యేకమైన ఆప్షన్‌ను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

ప్రస్తుతం.. భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా కొనసాగుతోంది. ఇందుకోసం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం, కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండలం, ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం మరియు నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ నాలుగు మండలాల్లో ప్రస్తుతం భూముల యొక్క క్రయవిక్రయాలు పూర్తిగా భూ భారతి పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు. ఈ పైలెట్ ప్రాజెక్ట్ ఫలితాలను సమీక్షించిన అనంతరం.. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.




భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. రాష్ట్ర ప్రభుత్వం భూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక రెవెన్యూ సదస్సులను కూడా నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ సదస్సులకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. భూ భారతి చట్టం గురించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన పొందుతున్నారు. అంతేకాకుండా.. రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అక్కడికక్కడే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.

# నక్సల్స్‌తో మాటల్లేవు.. చర్చల ప్రసక్తే ఉండదు..



తెలంగాణ:మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ ఆపేది లేదని.. తుపాకులు పట్టిన వారితో చర్చలు జరపబోమన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మావోయిస్టులతో చర్చలు జరపాలని కోరడం డ్రామా అని విమర్శించారు. కులగణన చారిత్రాత్మకమని.. కాంగ్రెస్ కులగణన బీసీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. దేశంలోని రోహింగ్యాలపై కాంగ్రెస్ స్పందించాలని డిమాండ్ చేశారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా పలు పార్టీలు ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు కొన్ని పార్టీల నేతలు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాలకు లేఖలు సైతం రాశారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్‌పై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక కామెంట్స్ చేశారు. ఆపరేషన్ కగార్ ఆపేదే లేదని, మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

కరీంనగర్‌లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహావిష్కరణ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. 'తుపాకీ చేతపట్టి అమాయకులను చంపిన వారితో చర్చలకు తావులేదు. కాంగ్రెస్ ప్రభుత్వమే మావోయిస్టులను నిషేధించింది. గతంలో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నేతలతో పాటు ఎందరో అమాయకులను మందుపాతరలతో చంపినది మావోయిస్టులే. గిరిజనులను ఇన్ఫార్మర్ల నెపంతో చంపిన వారిని క్షమించే ప్రసక్తే లేదు" అని అన్నారు. మావోయిస్టులు తుపాకులు వదిలేసే వరకు వారితో చర్చలు జరపబోమని ఆయన తేల్చి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని, కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. పాస్‌పోర్ట్ లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నామని, రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యలను రాజకీయం చేయడం సరికాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, మావోయిస్టులతో చర్చల పేరుతో డ్రామాలు ఆడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం కులగణన చేపడుతుందని బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# అల్వాల్‌లో దంపతుల హత్య...

సికింద్రాబాద్: అల్వాల్‌లో దారుణం చోటు చేసుకుంది. వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వృద్ధ దంపతులు కనకయ్య, రాజమ్మలు దారుణ హత్యకు గురయ్యారు. వారిని కర్రలతో కొట్టి చంపినట్లు డీసీపీ సురేశ్ కుమార్ తెలిపారు. పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలు, పాత కక్షల కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతుల ఇంట్లో దాచిన నగదు, బంగారు ఆభరణాలు కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఇటీవల దంపతులు ఖమ్మం జిల్లాలోని తమ స్వగ్రామానికి వెళ్లి వచ్చారు. సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీసీపీ పేర్కొన్నారు. ఈ హత్య కేసు స్థానికంగా కలకలం రేపుతోంది. అసలేం జరిగి ఉంటుందోనని వారు చర్చించుకుంటున్నారు.

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం అగ్రహారంలోనూ విషాదం చోటు చేసుకుంది. పెళ్లయిన మూడు నెలలకే ఓ నవ వధువు సూసైడ్ చేసుకుంది. గ్రామానికి చెందిన వట్టెం మహేష్ భార్య పూజ శనివారం ఉదయం ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో ఆగ్రహించిన పూజ తల్లిదండ్రులు, బంధువులు ఆమెను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపిస్తూ మహేష్ కుటుంబంపై దాడి చేశారు. ఈ ఘర్షణను అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులు, మీడియా ప్రతినిధులపైనా దాడికి పాల్పడ్డారు. చివరకు పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# స్థానిక సంస్థలకు ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ !



తెలంగాణ: స్థానిక సంస్థలకు ఎన్నికలు జులైలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కుల గణన కారణంగా ఎన్నికలు వాయిదా పడినప్పటికీ, నిధుల కొరతతో ప్రభుత్వం నష్టపోతున్నందున ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. బీసీ నాయకులతో సమావేశమై ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని చెప్పగా.. వారు కూడా సమ్మతించారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చిహ్నాల ఖరారు, బ్యాలెట్ పత్రాల ముద్రణ వంటి ముందస్తు ఏర్పాట్లను కూడా ఎన్నికల సంఘం పూర్తి చేసింది.

ఇప్పటికే పదవీ కాలం ముగిసిన గ్రామీణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. రెండు నెలల క్రితమే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసినప్పటికీ, కుల గణన, బీసీ రిజర్వేషన్ పెంపు ప్రక్రియతో స్థానిక ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేసింది. స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగ నియామకాల్లో విడివిడిగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీ తీర్మాన చేసి కేంద్రం ఆమోదం కోసం పంపింది.

కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని ఇటీవల నిర్ణయించింది. ఈ సంవత్సరం చివరిలో జన గణన ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జనాభా సర్వే పూర్తి కావడానికి కనీసం రెండేళ్లకు పైగా సమయం పడుతుంది. పంచాయతీల పదవీ కాలం 2024 జనవరి 31వ తేదీన, జిల్లా, మండల పరిషత్‌ల గడువు 2024 జులైలో ముగిసింది. స్థానిక సంస్థలకు పాలక మండళ్లు లేకపోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చే నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. కాబట్టి, ఎన్నికలు ఇంకా ఆలస్యం అయితే ప్రభుత్వం ప్రతి సంవత్సరం 1,500 కోట్లు నష్టపోతుంది. కేంద్రం కుల గణనపై ప్రకటనతో కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించి ఎన్నికల గురించి చర్చించారు.పంచాయతీలకు నిధులు, సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి ఉందని తెలిపారు. కుల గణన పూర్తయ్యే వరకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా వేచి ఉండలేమన్న సీఎం అభిప్రాయంతో చాలా మంది నాయకులు ఏకీభవించారు.

కుల గణనకు, స్థానిక సంస్థల ఎన్నికలకు ఎటువంటి సంబంధం లేదని, ఎన్నికలకు వెళ్లవచ్చని రేవంత్ రెడ్డి చెప్పారు. అవసరమైతే ఇప్పటికే ఉన్న రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు కూడా బీసీ నాయకులు అంగీకరించారు. కాకపోతే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం టిక్కెట్ల హామీ ఇవ్వాలని సూచించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, చిహ్నాలను ఖరారు చేయడం మరియు రాష్ట్రంలో బ్యాలెట్ పత్రాలను ముద్రించడం వంటి ముందస్తు ఎన్నికల కసరత్తులను రాష్ట్ర ఎన్నిక సంఘం ఇప్పటికే పూర్తి చేసింది. ఫిబ్రవరిలోనే మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించాలని జిల్లా ఎన్నికల అధికారులను కూడా కోరింది.

# భార్యకు పిల్లలు పుట్టట్లేదని.. పెళ్లయిన 20 ఏళ్లకు..



జగిత్యాల: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మల్లాపూర్‌కు చెందిన మమత (35)కు ఇరవై ఏళ్ల క్రితం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన అవుదుర్తి మహేందర్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో మమత కుటుంబ సభ్యులు కట్నకానుకలు సమర్పించారు. పిల్లలు పుట్టలేదన్న మనోవేధనతో మహేందర్ మద్యానికి బానిసై పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు.

రోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి తన భార్య మమతను పెళ్లి సమయంలో తక్కువ కట్నం ఇచ్చారని, వారికి పిల్లలు కలగడం లేదని నిందిస్తూ తీవ్రంగా వేధించేవాడు. అంతేకాకుండా, మహేందర్‌తో పాటు అతని తల్లి వజ్రవ్వ, తండ్రి లక్ష్మణ్, తమ్ముళ్లు అనిల్, వెంకటేశ్‌లు కూడా మమతను మానసికంగా హింసించేవారు. మహేందర్ ఎలాంటి పనీ చేయకపోవడంతో మమత కరీంనగర్‌లోని ఒక షాపింగ్ మాల్‌లో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వచ్చింది.

భార్యాభర్తల మధ్య గొడవలు తీవ్ర స్థాయికి చేరుకోవడంతో సుమారు 20 రోజుల క్రితం మల్లాపూర్‌లో పెద్దల సమక్షంలో ఒక పంచాయితీ నిర్వహించారు. ఆ సమయంలో మహేందర్ తన భార్యను బాగా చూసుకుంటానని హామీ ఇవ్వడంతో మమత తిరిగి అతనితో కరీంనగర్‌లోని అద్దె ఇంటికి వెళ్లింది. అయితే, కొద్ది రోజుల తర్వాత మహేందర్ మమతను ఆమె పుస్తెలతాడు ఇవ్వమని డిమాండ్ చేశాడు. మమత నిరాకరించడంతో ఆగ్రహించిన మహేందర్.. మరో ప్లాన్ వేశాడు. గత నెల 26న మమతను నల్లగొండ, వేములవాడలోని పుణ్యక్షేత్రాలకు దర్శనానికి తీసుకెళ్తున్నానని నమ్మించాడు. దైవ దర్శనం అనంతరం నేరుగా కొడిమ్యాలలోని తన ఇంటికి తీసుకువెళ్లాడు.

అదే రోజు రాత్రి మహేందర్ ఇంట్లో ఒంటరిగా ఉన్న మమత మెడకు నైలాన్ తాడును బిగించి అత్యంత దారుణంగా హత్య చేశాడు. అనంతరం ఈ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. మమత మృతదేహానికి నైలాన్ తాడు చుట్టి ఇంటి స్లాబ్‌కు వేలాడదీశాడు. ఆ తర్వాత మమత మెడలో ఉన్న పుస్తెలతాడును తీసుకొని గంగాధరలోని ఒక ఫైనాన్స్ కార్యాలయంలో తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నాడు. ఆ డబ్బుతో తనకున్న అప్పులను తీర్చుకున్నాడు. ఈ ఘటనపై అనుమానం వచ్చిన పోలీసులు లోతుగా విచారణ జరిపిన తర్వాత అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడు మహేందర్ శనివారం మోటారుసైకిల్‌పై పారిపోతుండగా చెప్యాల ఎక్స్‌రోడ్డు వద్ద పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితుడితో పాటు అతడి తల్లిదండ్రులు వజ్రవ్వ, లక్ష్మణ్ మరియు తమ్ముళ్లు అనిల్, వెంకటేశ్‌లపై కూడా పోలీసులు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ రఘుచందర్ స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో మల్యాల సీఐ రవి, కొడిమ్యాల ఎస్సై సందీప్ కూడా పాల్గొన్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# బీసీ కులాల పేర్లు మార్పు..?

తెలంగాణ: తెలంగాణలోని బీసీ వర్గాల్లోని ఆరు కులాల పేర్లు త్వరలో మారనున్నాయి. కొన్నేళ్లుగా తమ కులాల పేర్లను దుర్వినియోగం చేస్తున్నారని, సినిమాల్లోనూ రాజకీయాల్లోనూ అభ్యంతరకరంగా వాడుతున్నారని ఆయా కులాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి డిమాండ్‌కు స్పందించిన తెలంగాణ బీసీ కమిషన్ పేరు మార్పునకు అంగీకరించింది.

కొన్ని కులాల పేర్లను తిట్టు పదాలుగా వాడుతున్నారు. రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో, సినిమాల్లో అభ్యంతరకరరీతిలో ఉపయోగిస్తున్నారు. దీనిపై ఆయా కులాల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కులాలను అవమానిస్తున్నారని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడుతున్నారు. చులకన భావంతో తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లు మార్చాలని కోరుతూ కొన్ని కులాల ప్రతినిధులు ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈ మేరకు వారు బీసీ కమిషన్‌కు విజ్ఞప్తులు కూడా చేశారు.



ఈ నేపథ్యంలో బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై తెలంగాణ బీసీ కమిషన్ గతంలోనే ప్రజల నుండి అభ్యంతరాలు కోరింది. ఈ మేరకు ఒక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది. కొన్ని కులాల పేర్లను సమాజంలో చులకనగా ఉపయోగిస్తున్నారని.. వాటిని మార్చాలని బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో తేలింది. పలువురు తమ అభ్యర్థనలను బీసీ కమిషన్ కార్యాలయంలో కూడా విన్నవించారు. కుల సంఘాల ప్రతినిధులతో బీసీ కమిషన్ ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపింది.

పేరు మార్పులపై ఎవరికైనా అభ్యంతరాలున్నా లేదా ఇతర పర్యాయపదాలు సూచించాలనుకున్నా తెలియజేయవచ్చని కమిషన్ కోరింది. దొమ్మర, పిచ్చగుంట్ల, తమ్మలి, రజక, బుడబుక్కల, కుమ్మర, చిప్పోళ్లు, వీరముష్టి కులాల మార్పు కోసం వినతులు వచ్చాయి. వచ్చిన అభ్యంతరాలు, సూచనల ఆధారంగా కులాల పేర్ల మార్పునకు చర్యలు తీసుకునేందుకు బీసీ కమిషన్ సిద్ధమైంది. ఆరు కులాల పేర్లు మార్చేందుకు సిద్ధమైంది. దొమ్మర, పిట్చిగుంట్ల, తమ్మాలి, బుడబుక్కల, ఆరె క్షత్రియ, వీరముష్టి కులాల పేర్లు మార్చనున్నారు. ఈ మేరకు బీసీ కమిషన్‌కు ప్రతిపాదన రాగా.. త్వరలోనే గెజిట్ నోఫిటికేషన్ విడుదల చేయనున్నారు.

కులం పేరు- కొత్త పేరుదొమ్మర కులస్తులు గాంద వంశీయగా, పిచ్చగుంట్ల స్థానంలో వంశరాజ్, తమ్మాలి కులంలో బ్రాహ్మణేతరులు, శూద్రులు పదాల తొలగింపు, బుడబుక్కల స్థానంలో శివ క్షత్రియ ఆరె క్షత్రియ స్థానంలో క్షత్రియ జోషి, వీరముష్టి స్థానంలో వీరభద్రీయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# మండు వేసవిలో చల్లని కబురు..

తెలంగాణ: భిన్నమైన వాతావరణం నెలకొంది. పగలు ఎండలు దంచికొడుతుండగా.. సాయంత్రం వర్షాలతో ప్రజలకు ఉపశమనం కలుగుతోంది. బంగాళాఖాతంలోని ద్రోణి ప్రభావంతో మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు 14 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మరోవైపు, రాష్ట్రానికి వడగాలుల ముప్పు ఉందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. రాబోయే రోజుల్లో 13 జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉంది.



తెలంగాణలో విచిత్రమైన వాతావరణం నెలకొంది. పగటిపూట తీవ్రమైన ఎండలు ఉంటుండగా.. సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడుతోంది. పలు ప్రాంతాల్లో బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో రాబోయే రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణకు వర్ష సూచన ఉన్నప్పటికీ.. ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండకపోవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం (మే 3) నిజామాబాద్‌లో 42.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 42.3 డిగ్రీలు, నల్లగొండలో 41 డిగ్రీలు, మెదక్‌లో 40.6 డిగ్రీలు, హకీంపేట్‌లో 40.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక తెలంగాణ రాష్ట్రానికి వడగాలుల ముప్పు పొంచి ఉందని ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. రాబోయే రోజుల్లో ప్రధానంగా 13 జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వడగాలుల ప్రభావం కారణంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగులపై తీవ్రంగా ఉంటుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బయట పనులు చేసేవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వడగాలులు మొదలయ్యాయి. ఈ నెలతో పాటు జూన్‌లోనూ పరిస్థితి మరింత తీవ్రంగా ఉండవచ్చని విపత్తుల నిర్వహణ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2025ను విడుదల చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఆయనకు తెలియకుండానే ఎక్కించారు..

ఆంధ్రప్రదేశ్: డిప్యూటీ సీఎం, సినీ నటుడు పవన్ కల్యాణ్‌పై, నటుడు ప్రకాష్ రాజ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పవన్ కల్యాణ్ ప్రయాణాన్ని ముంబయి లోకల్ ట్రైన్ జర్నీతో పోల్చారు. ఇంతకు ముందు కూడా పలు సందర్భాల్లో పవన్ గురించి ప్రకాష్ రాజ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సినీ వర్గాల్లో చర్చకు దారితీశాయి. పవన్ తన నియోజకవర్గ సమస్యలను పట్టించు కోకుండా పక్క రాష్ట్రాల గురించి మాట్లాడుతున్నారని ప్రకాష్ రాజ్ ఓ పాడ్‌కాస్ట్‌లోఅభిప్రాయాన్ని పంచుకున్నారు.

"వాళ్లు నిన్ను వాడుకుంటున్నారు. వాళ్ల గన్ నీ భుజం మీద పెట్టుకొని షూట్ చేస్తున్నారు. నువ్వేదో గన్ నువ్వే భుజం మీద పెట్టుకున్నా అనుకుంటున్నావ్. బీజేపీ, ఆరెస్సెస్ నీ భుజం మీద చేయి వేస్తే.. నిన్ను వాడుకొని వాళ్లు పైకి ఎక్కడానికి గానీ.. నీ కోసం కాదు. ఈ కొద్ది టైం నువ్వు ఎంజాయ్ చేస్తావ్" అంటూ ప్రకాష్ రాజ్ పవన్ కళ్యాణ్‌కు హితబోధ చేసే ప్రయత్నం చేశారు.


పవన్ కళ్యాణ్‌తో పర్సనల్‌గా తనకు ఎలాంటి సమస్య లేదన్న ప్రకాష్ రాజ్.. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత.. నిలడకలేని ఆయన వైఖరి కారణంగానే సమస్య వచ్చిందన్నారు. పవన్ కళ్యాణ్‌కు పేర్లు తెలిస్తే సరిపోదని.. వ్యక్తుల గురించి తెలియాలన్నారు. పవన్ కళ్యాణ్ అర్థం చేసుకోరు.. ఆయనకు తెలీదు. అన్నీ తెలుసని ఆయనకు మీరు ఆపాదిస్తున్నారంటూ ప్రకాష్ రాజ్ వ్యాఖ్యానించారు.

బీజేపీ అంటే బీజేపీని మాత్రమే చూడొద్దన్న ప్రకాష్ రాజ్.. ఆరెస్సెస్, జన్‌సంఘ్‌ను కూడా కలిపి చూడాలన్నారు. పటేల్ ఆరెస్సెస్‌ను బ్యాన్ చేస్తే.. జనాల్లోకి వెళ్లలేక వారు వేరే పేరు పెట్టుకున్నారని ప్రకాష్ రాజ్ తెలిపారు. ఆరెస్సెస్‌కు బీజేపీ మరో వింగ్ మాత్రమేనన్నారు. బీజేపీకి 240 సీట్లు వచ్చినప్పటికీ.. దాని వాస్తవ బలం 160 సీట్లు మాత్రమేనన్నారు. హిట్లర్, నెపోలియన్ లాంటి దొంగలు ఎక్కువ రోజులు ఉన్న చరిత్ర లేదన్న ప్రకాష్ రాజ్.. కాంగ్రెస్‌లో ఉన్న సగం దొంగలు బీజేపీలో ఉన్నారన్నారు. 15 ఏళ్లు నేను అధికారంలో ఉంటాననేది అహంకారమేనన్న ప్రకాష్ రాజ్.. ఎన్నికల్లో ప్రతి పక్షం గెలవదు.. రూలింగ్ పార్టీ ఓడిపోతుందన్నారు. ఇప్పుడు ఓడిపోయే ఛాన్స్ మీది అన్నారు.

డబ్బింగ్ సినిమాలపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ప్రకాష్ రాజ్ కౌంటర్ ఇచ్చారు. 'తెలుగు సినిమాను హిందీలో ఎందుకు డబ్ చేస్తున్నామంటే.. వాళ్ల భాషను మనం గౌరవిస్తున్నామని, అదొక వ్యాపారం. మా భాషను మీ మీద రుద్దడం లేదనే కోణంలో చూడాలి. ఛత్తీస్‌గఢ్, బెంగాల్, యూపీ నుంచి మన దగ్గరికి వస్తున్న వాళ్లను మన భాషలను నేర్చుకోమని చెప్పండి. బీజేపీ వాళ్లు రాసి ఇచ్చింది పవన్ మాట్లాడేస్తారా?' అని ప్రకాష్ రాజ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

తమిళులు భాష కోసం ఎలా పోరాటం చేస్తున్నారో చూడండి అంటూ కొన్నాళ్ల క్రితం పవన్ కళ్యాణ్ మాట్లాడారన్న ప్రకాష్ రాజ్.. ఇప్పుడు పవన్ ఇలా మాట్లాడటం ఏంటన్నారు. నిజాలు గుర్తుంటాయ్, అబద్ధాలు మర్చిపోతామన్నారు. పవన్‌కు మెమొరీ ప్రాబ్లం ఉందన్న ప్రకాష్ రాజ్.. మాతృభాష గురించి మాట్లాడితే.. ఎంత పెద్ద ఫ్యాన్ అయినా ఎందుకు వింటానని ప్రశ్నించారు.

# అప్పులు తీర్చడానికే నటుడినయ్యా



తమిళ హీరో అజిత్‌కుమార్ ఇటీవలే న్యూఢిల్లీలో పద్మభూషణ్ పురస్కారం అందుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో.. సినిమాల్లోకి యాక్టర్‌గా రావడం వెనుకున్న పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. “అసలు నాకు సినిమాల్లోకి రావాలనే ఉద్దేశం ఏనాడూ లేదు. అనుకోకుండా యాక్టర్ అయ్యా. మొదట్లో నా నటన ఘోరంగా ఉండేది. కెరీర్ తొలినాళ్లలో నేను చేసిన సినిమాలకు వేరేవారు డబ్బింగ్ చెప్పేవారు. ఆ తర్వాత కఠోర సాధనతో నన్ను నేను చాలా మెరుగుపరుచుకున్నా. ఇప్పటికీ కొందరు మిమిక్రీ ఆర్టిస్టులు మొదట్లో నేను చేసిన పేలవ నటన ఆధారంగా మిమిక్రీ చేస్తుంటారు. నిజానికి నాకు రేసర్ కావాలనే అశ ఉండేది. రేసింగ్ కోసం డబ్బులు సమకూర్చుకునే పనిలో మోడలింగ్ అవకాశం వచ్చింది. ఆ క్రమంలోనే సినిమా అవకాశాలూ వచ్చాయి. ఎవరైనా ఏదైనా అడిగితే నిజాయితీగా సమాధానం చెప్పేవాడ్ని. అప్పట్లో ఓ విలేకరి ‘మీరు యాక్టింగ్‌ను ఎందుకు ఎంచుకున్నారు’ అని అడిగారు. ‘వ్యాపారంలో నష్టం వచ్చింది. నాకున్న అప్పులు తీర్చడానికి ఇండస్ట్రీలోకి వచ్చా’ అని తడుముకోకుండా చెప్పేశా”.



# మా అంకుల్ చిరంజీవి నా ఇన్‌స్పిరేషన్

## ‘వేవ్స్’లో అల్లు అర్జున్

మానసిక ప్రశాంతతే తన ఫిట్‌నెస్‌కు కారణమని ప్రముఖ హీరో అల్లు అర్జున్ పేర్కొన్నారు. సిక్స్‌ప్యాక్ కోసం గతంలో చాలా కష్టపడ్డానని చెప్పారు. ముంబయిలో గురువారం ప్రారంభమైన ‘వేవ్స్’లో ఆయన మాట్లాడారు. “వేవ్స్’ నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. బాల్యం నుంచే నాకు డ్యాన్స్ ఇష్టం. నా సినీ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు అధిగమించా. సినిమానే నా ప్రపంచం. అది తప్ప మరో ఆలోచన లేదు. ఎంతోమంది నాపై చూపించిన అభిమానం వల్లే ఈ స్థాయికి చేరుకున్నా. ఇంకా సాధించాల్సింది చాలా ఉంది” అని పేర్కొన్నారు. చిరంజీవి గురించి మాట్లాడుతూ.. “మా అంకుల్ చిరంజీవి నాకు స్ఫూర్తి. ఆయన ప్రభావం నాపై ఎంతో ఉంది” అని పేర్కొన్నారు. తదుపరి సినిమా #AA22 (వర్కింగ్ టైటిల్)పై స్పందించారు. దర్శకుడు అట్లీ చెప్పిన ఐడియా తనను ఎంతగానో ఆకట్టుకుందని చెప్పారు. విజువల్ ఎఫెక్ట్స్‌లో ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచుతుందన్నారు.


మే 4 వరకు కొనసాగనున్న ఈ వేడుకలో చిరంజీవి, రజనీకాంత్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్ తదితర హీరోలతోపాటు ఇతర రంగాల ప్రముఖులూ నేడు హాజరయ్యారు. ఆ వేదికపై పలువురు సినీ సెలబ్రిటీలు పంచుకున్న సంగతులివీ..

**మోదీ ఫైటర్: రజనీకాంత్**

“ఇటీవల చోటుచేసుకున్న పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈ సదస్సు వాయిదా పడే అవకాశాలున్నాయని చాలామంది అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై నమ్మకంతో ఈ సమ్మిట్ అనుకున్న సమయానికే జరుగుతుందని అనుకున్నా. మోదీ ఏ ఛాలెంజ్‌నైనా స్వీకరిస్తారు. కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత వాతావరణం నెలకొంటుంది. మోదీ ఓ ఫైటర్. వేవ్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఈ వేడుక నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు” అని రజనీకాంత్ పేర్కొన్నారు.

**ఆ వేదికే ఈ వేవ్స్: రాజమౌళి**

“మన దేశంలో చాలా భాషలున్నాయి. ఒక్కో దానికి వందేళ్లకుపైగా చరిత్ర ఉంది. ఎన్నో కళలున్నాయి. లెక్కలేనన్ని కథలున్నాయి. కథల విషయంలో ఏ దేశం ఇండియాకు సాటి రాదు. కానీ, అంతర్జాతీయంగా యూఎస్‌ఏ, సౌత్ కొరియా, చైనా తదితర దేశాలతో మనం సమానంగా లేం. మన శక్తిపై నాకెలాంటి సందేహం లేదు. కానీ, మనకు ఓ గొప్ప వేదిక అవసరం. అలాంటిదే ఈ ‘వేవ్స్” అని దర్శకుడు రాజమౌళి అభిప్రాయం వ్యక్తం చేశారు.






**అనుకున్న టైమ్‌కి వేవ్స్: షారుక్‌ఖాన్**

“ఫిల్మ్ ఇండస్ట్రీ స్టేటస్ కోరుకునే సమయంలో ‘వేవ్స్’ వచ్చింది. ఇలాంటి వేడుకల వల్ల భారతీయ సినిమాలు ప్రపంచ స్థాయిలో మరింత ఆదరణ దక్కించుకుంటాయి. థియేటర్లకు వచ్చే ప్రేక్షకులకు టికెట్టు ధరలు అందుబాటులో ఉండాలి” అని షారుక్‌ఖాన్ అన్నారు. సోషల్ మీడియా వినియోగంపై మాట్లాడుతూ.. “సామాజిక మాధ్యమాల్లో కనిపించాలని చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. ఆ ధ్యాసలో ఎవరేంటన్నది మర్చిపోతున్నారు. దాని బదులు పనిపై దృష్టిసారించి, మనల్ని మనం చూసుకుందాం” అని సలహా ఇచ్చారు.

**ఒక్కటే సినిమా: మోహన్‌లాల్**

“మలయాళ చిత్ర పరిశ్రమ కళలకు నిలయం. వినోదాన్ని అందించడమే కాకుండా కమర్షియల్‌గానూ విజయాన్ని అందుకున్న ఎన్నో అద్భుతమైన చిత్రాలు రూపొందాయి. నా 47 ఏళ్ల సినీ ప్రయాణంలో ఎంతో మంది గొప్ప దర్శకులతో పనిచేసే అవకాశం లభించింది. యువ దర్శకులతోనూ వర్క్ చేస్తున్నా. ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నా మా చిత్రాలను ప్రేక్షకులు ఆర్ట్ ఫిల్మ్స్ అని పిలిచేవారు. కాబట్టి, ఆర్ట్, ఎంటర్‌టైన్‌మెంట్ ఫిల్మ్స్ అంటూ వేరు చేసి చెప్పలేను. సినిమా అంతా ఒక్కటే” అని మలయాళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్ పేర్కొన్నారు.




# ఆశిష్.. దేత్తడి

ఆశిష్ హీరోగా ఆదిత్యరావు గంగసాని దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోంది. దీన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 60వ సినిమాగా దిల్‌రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ‘దేత్తడి’ అనే పేరును ఖరారు చేశారు. ఈ మేరకు గురువారం ఈ చిత్ర టైటిల్ లుక్‌ను విడుదల చేశారు. అందులో ఆశిష్ హుషారుగా డప్పు కొడుతూ చిందేయడం కనిపించింది. “హైదరాబాద్ నేపథ్యంగా సాగే రొమాంటిక్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. సంగీతానికి చాలా ప్రాధాన్యముంది. బలమైన భావోద్వేగాలతో నిండిన ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది. దీంట్లో ఆశిష్ మాస్ లుక్‌లో కనిపించడంతో పాటు హైదరాబాదీ యాసలో సంభాషణలు పలకనున్నారు” అని చిత్ర వర్గాలు తెలిపాయి.

# నేను కరెక్ట్ అని ప్రేక్షకులు మళ్లీ నిరూపించారు: నాని



‘హిట్: ది థర్డ్ కేస్’తో థియేటర్లలో సందడి చేస్తున్నారు కథానాయకుడు నాని. ఆయన.. శ్రీనిధి శెట్టి జంటగా శైలేశ్ కొలను తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఇది గురువారం విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్ మీట్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా కథానాయకుడు నాని మాట్లాడుతూ.. “బుకింగ్స్ అదిరిపోయాయి. ఓపెనింగ్స్ బాగున్నాయి. ప్రేక్షకులు, పరిశ్రమ వర్గాల నుంచి మంచి టాక్ వస్తోంది. ఇది కేవలం ఆరంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో ఇదెంత దూరం వెళ్లి ఆగుతుందన్నది మా అంచనాలకీ అందట్లేదు. ఇది ఈ నెలంతా ఓ వేడుకలా కొనసాగుతుందని నమ్ముతున్నా. ‘నేను, మీరు ఒకటేన’ని నేను నమ్మిన ప్రతిసారీ ‘నేను కరెక్ట్’ అని మీరు నిరూపించినందుకు ప్రతిఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు” అన్నారు. “నన్ను నమ్మినందుకు నానికి థ్యాంక్స్. నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాననుకుంటున్నా. ఈ చిత్రం కోసం మేమంతా చాలా కష్టపడ్డాం” అన్నారు దర్శకుడు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ.. “ఈ రోజు తెలుగు చిత్ర పరిశ్రమ మళ్లీ ఊపిరి పీల్చుకుంది. సినిమాలొస్తున్నాయి.. కానీ, జనాలు థియేటర్లకు రావట్లేదు.. వేసవి అంతా అయిపోతోంది.. ఏపీ, తెలంగాణల్లో చాలా చోట్ల సింగిల్ స్క్రీన్లు మూసేశారు అనుకుంటున్నాం. ఇలాంటి తరుణంలో మేమంతా ‘హిట్ 3’పైనమ్మకం పెట్టుకున్నాం. దీనికి ప్రేక్షకులొస్తారా? ఏస్థాయిలో థియేటర్లు నిండుతాయని ఊపిరి బిగబట్టుకుని చూశాం. అలాంటిది మూడు నాలుగు రోజుల ముందు నుంచే ఆన్‌లైన్ బుకింగ్స్‌తో నమ్మకం వచ్చింది. నాని నిర్మాతగా ఇప్పటికే ఓ విజయాన్నిచ్చాడు. ఇప్పుడు హీరోగా.. నిర్మాతగా మరో సూపర్ హిట్ ఇచ్చాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,